సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 27 అక్టోబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 248



5

## మోసానికి నిలువుటద్దం జగన్‌రెడ్డి

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



8

## రాష్ట్రంలో పెరిగిపోతున్న సీఐడీ అకృత్యాలు, అరాచకాలు

- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



## జగన్‌రెడ్డి ఇక తప్పుకో

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

9

# మహానటి



- అదృశ్యశక్తి అండదండలతో విచ్చలవిడిగా దోపిడీ పర్వం
- కోట్లాదిరూపాయల యడవల్లి భూములు మింగేందుకు ప్లాన్
- బార్లనుంచి స్టోన్ క్రషర్ల వరకు అడుగడుగునా అక్రమ వసూళ్లు
- సొంతపార్టీ వారికి సైతం తప్పని బెదిరింపులు, కేసులు

4

# జగన్‌రెడ్డి మోసగాడు, అసమర్థుడని తేలిపోయింది

- వ్యవసాయ మీటర్ల కొనుగోళ్ల పేరుతో మరో భారీ కుంభకోణం
- డిస్కంలకు పేరుకుపోయిన వేల కోట్లు సబ్సిడీ బకాయిలు
- భారీగా పతనమైన వ్యవసాయ విద్యుత్ వినియోగం
- మీటర్ల కొనుగోలుపై మంత్రి పెద్దిరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం

6



# మహాపురుషుడి మైలురాళ్లు



జాతీయ రాజకీయాలలో

17 సెప్టెంబర్ 1988న మద్రాసు మెరీనా బీచ్‌లో జరిగిన సమావేశంలో నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఎన్నికైన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మధ్యాహ్న భోజనాన్ని ఇంటర్ విద్యార్థులకు కూడా కొనసాగించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ప్రజాస్వామ్య వ్యవస్థలో
ప్రజలే సర్వానికీ అధినేతలు
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : బీసీలు ఆత్మహత్య చేసుకున్నా, అకాల మరణం చెందినా రూ.7 లక్షలు పరిహారం
113
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
హామీ అమలు కాలేదు...
న్యాయబద్ధంగా
రావాల్సిన పరిహారం
కూడా నిలిపేశారు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# మహానటి!



- అదృశ్యశక్తి అండదండలతో విచ్చలవిడిగా దోపిడీ పర్వం
- కోట్లాదిరూపాయల యడవల్లి భూములు మింగేందుకు ప్లాన్
- బార్లనుంచి స్టోన్ క్రషర్ల వరకు అడుగడుగునా అక్రమ వసూళ్లు
- సొంతపార్టీ వారికి సైతం తప్పని బెదిరింపులు, కేసులు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

హఠాత్తుగా ఆమె ఓ ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యక్షమవుతారు. అధికారులు లంచాలు తీసుకుంటున్నారంటూ ఎడాపెడా వాయిస్తారు. ఇదే ఫైనల్ వార్నింగ్ అంటూ ఆమె చేసే గర్జనలు క్షణాల్లో సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతాయి. వారెవ్వా... జగనన్న రాజ్యం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది ఇటువంటి వారివల్లే కాదా అనుకొని జనం పప్పులో కాలేస్తుంటారు. అయితే అదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. పూర్తి సినిమా ఫక్కీలో సోషల్ మీడియాలో కన్పించే ఆ కథ పక్కా ప్లాన్ ప్రకారమే నడుస్తుంది. మహానటి సావిత్రిని మించిన నటన కౌశలంతో సహజనటుడైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సైతం బురిడీ కొట్టించిన ఆ ప్రజాప్రతినిధి చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజని. అసెంబ్లీలోపల, వెలుపల తన అత్యద్భుతమైన నటనతో సిఎం జగన్ ను మెప్పించి ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పదవిని పొంది యావత్ రాష్ట్రం దృష్టిని ఆకర్షించారామె.

## అదృశ్యశక్తి అండదండలతోనే!

పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ నేతలను కాదని జగన్‌రెడ్డి అంతటోడు ఈమెకు పదవి కట్టబెట్టారంటే ఆమెలో ఏదో తెలియని ప్రత్యేకత ఉండే ఉంటుందని బయట జనం చెప్పుకుంటారు. అయితే వైసిపిలో అతితక్కువ సమయంలో ఉన్నత స్థానానికి చేరిన విడదల రజనికి ఓ అదృశ్యశక్తి అండ దండలు పుష్కలంగా ఉన్నాయి. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో తాను చంద్రబాబు హైటెక్ సిటీలో నాటిన మొక్కనని చెప్పుకున్న విడతల రజని అలియాస్ చిడతల రజని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌ను మునగచెట్టెక్కిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. అదృశ్యశక్తి అండంతో సొంత పార్టీ ఎంపి నుంచి కిందస్థాయి కేడర్ వరకు ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తోంది. చిలకలూరిపేట నియోజక వర్గంలో వసూల్ రాణిగా పేరొందిన విడదల రజని గారి కలెక్షన్ల చిట్టా చూస్తే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సైతం మూర్చపోవాల్సిందే. తన మరిదిని కలెక్షన్ ఏజంటుగా పెట్టుకొని చిలకలూరిపేట నియోజకవర్గం లో యథేచ్చగా వసూళ్లపర్వానికి తెరలేపిన రజని నిజస్వరూపాన్ని చైతన్యరథం మీ ముందుకు తెస్తోంది.

## అంతా మరిదిగారి చేతులుమీదుగానే!

విడదల రజని తెలివైన రాజకీయవేత్త. తన చేతికి మట్టి అంటకుండా ఆమె మరిది విడదల గోపి చేతులమీదుగా వసూళ్ల కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. వదిన రాష్ట్రస్థాయిలో వ్యవహారాలు చక్కబెడుతుంటే విడదల గోపి నియోజకవర్గంలో యథేచ్చగా దందాల పర్వానికి తెరలేపారు. తన చేయిదాటుపోతుందనుకున్న వ్యవహారాన్ని మాత్రమే ఆయన రజని దృష్టికి తీసుకెళ్తారు. ఒకరకంగా నియోజక వర్గంలో విడదల గోపి డీఫాక్టో ఎమ్మెల్యే లాంటివారు. ఈయన చిలకలూరిపేటలోని బార్లన్నింటినీ హస్తగతం చేసుకున్నారు. సొంతపార్టీలోని మర్రిరాజశేఖర్ వర్గాని కి చెందిన నాయుడు రమేష్ బతుకుదెరువుకోసం నిర్వహించుకుంటున్న రెండు బార్లను కూడా బెదిరించి మూసివేయించారు. ప్రస్తుతం చిలకలూరిపేటలో బార్లన్నీ గోపి అధీనంలోనే నడుస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఇక్కడి బార్లకు వర్తించవు. చిలకలూరి ఓపేటలో ఏ మందుబాబైనా సరదాగా బారుకు వెళ్లాలంటే జేబు ఖాళీ కావాల్సిందే. బయటప్రాంతాలతో పోలిస్తే చిలకలూరిపేట బార్లలో మద్యం ధరలు 50శాతం అధికంగా ఉంటాయి.

## పనికిరాని స్థలాలతో 13కోట్లు హాంఫట్

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సర్కారు నవరత్నాల్లో భాగంగా ప్రవేశపెట్టిన జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాల సేకరణ పేరుతో దాదాపు 13 కోట్ల రూపాయలు దోచుకున్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల కోసం ఎకరం 10లక్షలు కూడా చేయని పనికిరాని భూములను 30లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వంతో కొనుగోలు చేయించారు. పసుమర్రు పంచాయితీ శివారు గుదేవారిపాలెంలో పనికిరాని భూములను సేకరణలో 13కోట్లరూపాయల అవినీతి చోటుచేసుకుంది. ఇక్కడ ముందస్తుగా కొంతమంది రైతులతో ఒప్పందాలు చేసుకుని ఖాళీనోట్లు, చెక్కులు కూడా తీసుకున్న వ్యవహారం చిలకలూరిపేట కోడైకూసింది.

## అనధికార పశువులసంతకు అండ

చిలకలూరిపేటలో రాజేష్ అనే ఒక వైసిపి చోటానేతను బినామీగా నియమించుకొని అనధికార పశువుల సంత నిర్వహిస్తున్నారు. ఇక్కడనుంచి వందలాది పశువులు పొరుగున్న ఉన్న తమిళనాడు, కర్నాటక, కేరళకు తరలిస్తూ ప్రతినెలా 10లక్షల రూపాయల వసూలు చేస్తున్నారు. ఇక్కడ పశువుల సంత నిర్వాహకుడు రాజేష్ రజని సహకారంతో పొరుగురాష్ట్రాల్లో పోలీసులను సైతం మేనేజ్ చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నాడు. ఈయన అందిస్తున్న సేవలకుగాను ఇటీవల ఒక కార్పొరేషన్ కు ఆయనను రజని డైరక్టర్‌గా కూడా నియమించారు.

## వందలకోట్ల యడవల్లి భూములకు ఎసరు!

బలహీన వర్గాల ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికైన రజని ఆ వర్గాన్ని అణగదొక్కడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. వీకర్ సెక్షన్ సొసైటీకి చెందిన కోట్లాదిరూపాయల విలువైన ఎస్సీ, బిసిలకు చెందిన యడవల్లి భూములను నామమాత్రపు ధర చెల్లించి ఇటీవల బలవంతంగా ప్రభుత్వానికి అప్పగించేశారు. తర్వాత వీటిని ఎపిఎండిసికి అప్పగించి ఓపెన్ ఆక్షన్ కు ఆన్ లైన్ టెండర్లు పిలిచారు. రేపో, మాపో ఈ భూములను ముఖ్యమంత్రి బంధువులు, మంత్రి రజని కలసి కొట్టేసేందుకు ప్లాన్ సిద్ధమైంది. దీనివెనుక చాలా పెద్ద కథే ఉంది.

యడవల్లి భూములు మొత్తం 192 ఎకరాలు కాగా, ఇందులో 160మంది ఎస్సీ, ఎస్టీ, బిసిలు వీకర్ సెక్షన్ సొసైటీగా ఏర్పడి దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్నారు. వైసిపి అధికారంలోకి వస్తే ఈ భూముల న్నింటికీ పట్టాలు ఇప్పించి న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో సాక్షాత్తు సిఎం జగన్ హామీ ఇచ్చారు. అయితే కొంతకాలం క్రితం ఈ భూముల్లో విలువైన బ్లాక్ పెరల్ గ్రానైట్ ఉందని తేలడంతో స్థానిక మంత్రి అండదండంలతో ముఖ్యమంత్రి బంధువులు ప్రతాపరెడ్డి, అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి రంగంలోకి దిగారు. ఒక్కొక్క ఎకరాకు 8లక్షల రూపాయల చొప్పున ఇచ్చి బలవంతంగా ఖాళీ చేయించారు. కోటప్పకొండకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న ఇక్కడి భూములు ఎకరా కోటిరూపాయలకు పైగా పలుకుతుండగా, నామమాత్రపు ధర ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బిసిల నోరుగొట్టారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# మహోనటి!


గనులు.. ఘనులకే


## రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

నియోజకవర్గంలో యథేచ్ఛగా సాగుతున్న రేషన్ మాఫియాకు మంత్రిగారి మరిది అండదండలు న్నాయి. ఇందుకుగాను నెలకు 10లక్షలరూపాయలు ముడుపులు అందుకుంటున్నారు. నియోజకవర్గంలో రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా చౌకబియ్యాన్ని పెద్దఎత్తున తరలిస్తున్నా ఇక్కడి అధికారులుగానీ, పోలీసులుగానీ పట్టించుకోరు.

## రిజిస్ట్రార్ ఆఫీసులో రజని ట్యాక్స్!

చిలకలూరిపేట రిజిస్టర్ ఆఫీసులో సాధారణంగా ఏ రిజిస్ట్రేషన్ జరిగినా అదనంగా 2శాతం వసూలు చేస్తుంటారు. ఇప్పుడు అదనంగా 3శాతం రజని ట్యాక్స్ కూడా ఇక్కడ చెల్లించాల్సి వస్తోంది. మొత్తంగా ప్రభుత్వ ఫీజులకు అదనంగా 5శాతాన్ని చెల్లించాల్సి వస్తోంది. చిలకలూరిపేట పరిధిలో ఏ అపార్ట్ మెంట్ నిర్మాణం జరిగినా ఫ్లాట్ కు 5లక్షల రూపాయలు రజని ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. లేకపోతే కొర్రీలు వేసి సంబంధిత అపార్ట్ మెంట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయిస్తున్నారు.

## గ్రానైట్ లారీలనుంచి వసూళ్లు

ఎటువంటి వేబిల్లులు లేకుండా పొరుగున ఉన్న ప్రకాశం జిల్లా అద్దంకి, మార్టూరు నుంచి చిలకలూరిపేట మీదుగా గ్రానైట్ పెద్దఎత్తున తరలిపోతోంది. ఇందుకుగాను లారీకి 10వేల రూపాయలు వసూలు రజని ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ప్రతిరోజూ 30లారీలకు పైగా గ్రానైట్



తరలిపోతోంది. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఇసుక డంపింగ్ యార్డును పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇక్కడనుంచి ఎటువంటి బిల్లులు లేకుండా లారీ 20వేలరూపాయల చొప్పున తీసుకొని కావాల్సిన వారికి విక్రయిస్తున్నారు.

## స్టోన్ క్రషర్లనుంచి భారీగా ముడుపులు

చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని స్టోన్ క్రషర్స్ యజమానులు ఏడాదికి 5కోట్లరూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకుగాను మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించకుండా ఆమె చూసుకుంటున్నారు. చిలకలూరిపేట పరిధిలో తిరిగే క్వారీ డస్ట్, గ్రావెల్ లారీలు ఏవైనా బండికి వెయ్యిరూపాయల చొప్పున రజని ట్యాక్స్ చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ రూపంలో నెలకు దాదాపు 50లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.

## అడ్డగోలు వ్యవహారాలకు అడ్డొస్తే వేటే!

చిలకలూరిపేటకు చెందిన ఎస్టీ మహిళ టీచర్ ధనలక్ష్మిని తాను చెప్పిన వారిని విద్యాకమిటీ ఛైర్మన్ గా నియమించలేదని వేధించి సస్పెండ్ చేయించారు. చివరకు ఆమె కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వాసుపత్రిలో గత ప్రభుత్వ హయాంలో రెండు అంతస్తులకు నిధులు మంజూరు కాగా, ఒక అంతస్తుతో సరిపెట్టి కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి నిధులు దిగమింగారు. చిలకలూరిపేట పట్టణంలో చిన్నపిల్లలకు ఏకైక రిక్రియేషన్ గా ఉన్న గాంధీపార్కును అన్ని రాజకీయపక్షాలు వద్దని చెబుతున్నా ఏకపక్షంగా తాకట్టుపెట్టేశారు. మంత్రి రజని, ఆయన మరిది గోపి అరాచకాలను వైసిపి నేతలు ప్రశ్నించినా వారికి పోలీసులనుంచి వేధింపులు మొదలవుతాయి. అడ్డగోలు అవినీతిని ప్రశ్నించిన వారికి తమదైన శైలిలో చుక్కలు చూపిస్తున్నారు.

# వైసీపీ రాజకీయ లబ్ది కోసమే మూడు రాజధానులు

### కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి ● శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు

అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): వైసీపీ రాజకీయ లబ్ది కోసమే మూడు రాజధానుల పాట పాడుతోందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు అన్ని ప్రాంతాల నుంచి వస్తున్న స్పందన చూసి ఎలాగైనా అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం చేయని పన్నాగం లేదన్నారు. రైతులపై రౌడీలతో దాడులు చేయించారని, దుర్భాషలాడించారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆఖరికి వారిపై రాళ్లు, పెట్రోల్ బాటిళ్లు విసిరారన్నారు. జగన్ రెడ్డికి ఎందుకు అమరావతి అంటే అంత కక్ష అని ప్రశ్నించారు. మూడు రాజధానుల గురించి మాట్లాడే హక్కు వైసీపీ శాసన సభ్యులకు లేదన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో, సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సకాలంలో పొందడంలో



విఫలమైందని పేర్కొన్నారు. హైకోర్టు ఆర్డర్ ఉనికిలో ఉన్నప్పుడు మూడు రాజధానుల గురించి ఎలా మాట్లాడతారని అడిగారు. 3 బిల్లులను కూడా శాసనసభ నుంచి ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు. చట్టాలు వారి వాదనకు మద్దతు ఇవ్వడం లేదని స్పష్టంగా తెలుస్తోందన్నారు.

వైసీపీ చేసిన ఈ చర్య నిస్సందేహంగా కోర్టు ధిక్కారమేనని స్పష్టం చేశారు. ఎందుకంటే దాని ఆదేశం ఇంకా అమలు కాలేదని, ఉత్తరాంధ్ర ప్రజలు కూడా కార్యనిర్వాహక రాజధానిని కోరుకోవడం లేదని తెలిపారు. వారికి కావాల్సిన అభివృద్ధి జగన్‌రెడ్డి ఎటూ చేయలేదన్నారు. ఇలా ప్రాంతాల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయంగా గెలుపొందడం కోసమే వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగుతున్నారని విమర్శించారు. ఎగ్జిక్యూటివ్ రాజధాని ప్రచారం ముసుగులో, ఆ మూడు జిల్లాలకు చెందిన విలువైన ఆస్తులను దోచుకుంటు న్నారన్నారు. ఇది మూడు జిల్లాల ప్రజలకు తెలిసిన వైసీపీ అంతర్గత వ్యూహంగా పేర్కొన్నారు. జగన్ ఈ క్రూరమైన ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని హింతవు పలికారు. అమరావతిని రాజధానిగా కొనసాగించాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డి మోసగాడు, అసమర్ధుడని తేలిపోయింది

- వ్యవసాయ మీటర్ల కొనుగోళ్ల పేరుతో మరో భారీ కుంభకోణం
- డిస్కంలకు పేరుకుపోయిన వేల కోట్లు సబ్సిడీ బకాయిలు
- భారీగా పతనమైన వ్యవసాయ విద్యుత్ వినియోగం
- మీటర్ల కొనుగోలుపై మంత్రి పెద్దిరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం



అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): జగన్‌రెడ్డి మోసగాడు, అసమర్ధుడని తేలిపోయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వైసీపీ ప్రభుత్వం విద్యుత్ మీటర్ల కొనుగోళ్లలో మరో భారీ కుంభకోణానికి తెరలేపింది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఒక్కో వ్యవసాయ మీటర్‌ను రూ.35 వేలు పెట్టి కొంటూ తాడేపల్లి ప్యాలెస్‌కు పెద్ద మొత్తంలో దోచిపెట్టాలని ప్రణాళిక సిద్ధం చేశారు. వ్యవసాయ మీటర్ల కొనుగోళ్లలో రూ.6,500కోట్ల కుంభకోణంకు తెరలేపారు.ఇందులో జగన్‌రెడ్డి బినామీ సంస్థ షిరిడీ సాయి చక్రం త్రిప్పుతోంది. ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి వ్యవసాయ మీటర్ల టెండర్లను రద్దు చేశామని పెద్దిరెడ్డి నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడు. అక్టోబరు 12, 2022 న విద్యుత్ సమీక్షా సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ వారు ముఖ్యమంత్రికి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేజీ నం. 50లో వ్యవసాయ మీటర్లకు ఎంతెంత ఖర్చు చేయబోతున్నారో సవివరంగా రాశారు.ఎస్.పీ.డీ.సీ.ఎల్ పరిధిలో 11లక్షల మీటర్లకు రూ.3,825.54 కోట్లు, సిపిడీసీఎల్ పరిధిలో 5 లక్షల మీటర్లకు రూ.1,742.87 కోట్లు, ఈ.పీ.డీ.సీ.ఎల్ పరిధిలో 2,63,008 మీటర్లకు రూ.911.93 కోట్లు మొత్తంగా 18,63,008మీటర్లకు రూ.6,480.34 కోట్లు అంటే దాదాపు ఒక్కో మీటర్‌కు రూ.35వేలు ఖర్చు చేయబోతున్నట్లు విద్యుత్ శాఖాధికారులు సీఎంకు వివరించారు.మంత్రి పెద్దిరెడ్డి మాత్రం మీటర్ల కొనుగోళ్లకు కేవలం రూ.1,150కోట్లు మాత్రమే ఖర్చుచేస్తున్నామని అబద్ధాలు చెబుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు చెప్పిన నిజాలను వార్తాపత్రికలు ప్రచురిస్తే అవి అబద్ధం అని ఆయా పత్రికల యాజమాన్యాలను పెద్దిరెడ్డి నిందించడం సిగ్గుచేటు. వేల కోట్లు దోపిడీ చేయడం కోసం ఒక్కో వ్యవసాయ మీటర్‌ను రూ.35వేలు పెట్టి కొనుగోలు చేస్తూ తన కమీషన్ ఎప్పుడెప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వస్తుందా అని జగన్‌రెడ్డి ఎదురు చూస్తున్నారు. లెటర్ ఆఫ్‌ఇంటెంట్ కూడా విడుదల చేశామని జూన్ 2023 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేస్తామని అధికారులు స్పష్టంగా చెప్పారు. పెద్దిరెడ్డి విద్యుత్‌మీటర్ల టెండర్లను రద్దు చేశామని చెబుతుంటే, అధికారులు మాత్రం టెండర్లు దక్కించుకున్న కంపెనీల శాంపిల్ మీటర్లను టెస్టింగ్‌కు పంపి వాటి రిజల్ట్స్ కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు. విద్యుత్ మీటర్ల వ్యవహారంలో కడప కంపెనీలను అడ్డంపెట్టుకుని భారీ కుంభకోణానికి జగన్‌ప్రభుత్వం తెరలేపిందని వార్తపత్రికలు ప్రచురించిన కథనాలు నూటికి నూరు శాతం నిజం.

## పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో కూడా జగన్ రెడ్డి బినామీలదే హవా

ఒక్క విద్యుత్ మీటర్లు, సోలార్ పవర్ ప్లాంట్లలోనే కాకుండా పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్ల(పీఎస్పీ) విద్యుత్‌ప్లాంట్లలో సైతం జగన్‌రెడ్డి(బినామీ కంపెనీలే చక్రం త్రిప్పుతున్నాయి. విద్యుత్ శాఖా అధికారులు ముఖ్యమంత్రికి ఇచ్చిన ప్రజెంటేషన్‌లోనే ఈ వాస్తవాలు బట్టబయలయ్యాయి. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఏర్పాటు కాబోతున్న ఈ. పీఎస్పీల్లో సింహ భాగం జగన్‌రెడ్డి బినామీలైన షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్, అరబిందో, జగన్‌రెడ్డి ఊడిగం చేసే అదానీ కంపెనీ లే దక్కించుకున్నాయి. షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు 900, 1000మెగావాట్ల పీఎస్పీలను, 1200 ఎకరాల భూమిని కట్టబెట్టారు. రాష్ట్ర సంపదను అరబిందో, అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు దోచిపెడుతున్నారు. అలా గే పీఎస్పీల ఏర్పాటుకు అరబిందోకు నంద్యాల, అనం తపురంలలో 1000ఎకరాలు, అదానీకి వివిధ ప్రాంతాల్లో 1600ఎకరాల భూమిని కేటాయించారు.

విద్యుత్ డిస్కంలకు వేల కోట్లు సబ్సిడీ బకాయిలు పెట్టి నేడు రైతులకు సకాలంలో నగదు జమచేస్తామంటే నమ్మేదెలా? 01.04.2022 నాటికి డిస్కంలకు ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీ బకాయిలు రూ. 3,238 కోట్లు. వివిధ ప్రభుత్వ శాఖలు డిస్కంలకు పెట్టిన విద్యుత్ వాడకపు ఛార్జీల బాకీలు రూ.9,102 కోట్లు. మొత్తంగా 01.04.2022 నాటికి డిస్కంలకు రూ.12,340 కోట్లు ఈ ప్రభుత్వం చెల్లించాలి. ఈ ఆర్థిక సంవత్సరం ఒక్క సెప్టెంబరులోనే ప్రభుత్వం డిస్కంలకు సబ్సిడీరూపంలో చెల్లించాల్సింది రూ.926 కోట్లు. చెల్లించింది కేవలం రూ.203 కోట్లే. వివిధ ప్రభు త్వ శాఖాలు వినియోగించిన కరెంటుకు డిస్కం లకు కట్టాల్సింది రూ.327 కోట్లు. కట్టింది రూ.191 కోట్లే. ఒక్క సెప్టెంబరు నెలలోనే ప్రభుత్వం డిస్కంలకు సబ్సిడీ, విద్యుత్‌ఛార్జీల రూపంలో చెల్లించాల్సిన రూ. 1254 కోట్లకు, చెల్లించింది రూ.394కోట్లు మాత్రమే. అంటే ఒక్క సెప్టెంబరు నెలలోనే జగన్‌సర్కార్ డిస్కం లకు రూ.860 కోట్లు ఎగనామం పెట్టింది. ఇంత పెద్దమొత్తంలో బాకీ పెట్టిన జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల ఖాతాలలో ఠంచనుగా డబ్బులు జమ చేస్తామనడం పచ్చి మోసం, దగా.

## భారీస్థాయిలో పతనమైన వ్యవసాయ విద్యుత్ వినియోగం

జగన్‌రెడ్డి అసమర్థత వల్ల వ్యవసాయ విద్యుత్ వినియాగం కూడా భారీగా పడిపోయింది. గత ఏడాది విద్యుత్ వినియోగంతో పోల్చితే ఈ ఏడాది మేలో 32.43 శాతం, జూన్‌లో 23.88 శాతం, ఆగస్టులో 24.19శాతం వ్యవసాయ విద్యుత్ వినియోగం పడిపోయింది. మంత్రి పెద్దిరెడ్డి చెబుతున్నట్లు వ్యవసాయానికి బ్రహ్మాండంగా నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తుంటే విద్యుత్ వినియోగం భారీగా ఎందుకు పడిపోయింది? వ్యవసాయం సంక్షోభంలో ఉందనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? ఇవి మీఅధికారులు ముఖ్యమంత్రికి ఇచ్చిన లెక్కలు కావా? వ్యవసాయానికి జగన్‌రెడ్డి 9గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న మాట పచ్చి అబద్దం అని ఈ లెక్కలతో తేలిపోయింది.

## ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ విద్యుత్‌లో మోసం

ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సబ్సిడీ విద్యుత్‌లో కూడా జగన్‌రెడ్డి మోసం విస్మయం కలిగిస్తోంది. ప్రతి ఏటా పెరగాల్సిన సబ్సిడీ విద్యుత్ కనెక్షన్లు పెరగకపోగా, ఉన్న సబ్సిడీ కనెక్షన్లలలో సైతం కోతలు పెట్టి నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలను సైతం మోసం చేసిన చరిత్ర జగన్ రెడ్డి సొంతం. 2021లో 22,47,587 ఎస్సీ ఎస్టీ సబ్సిడీ కనెక్షన్లకు 2022కి 18,54,165 కుదించి ఏకంగా 3,93,422 కనెక్షన్లకు సబ్సిడీ తొలగించారు. ఒక్క ఉత్తరాంధ్రలోనే ఈపీడీసీఎల్ పరిధిలో గత ఏడాది 8,16,585 ఎస్సీ,ఎస్టీ సబ్సిడీ కనెక్షన్లు ఉంటే, అవి కాస్తా 5,94,141 కనెక్షన్లకు పడిపోయాయి. అంటే ఏడాదిలో ఒక్క ఉత్తరాంధ్రలోనే 2,22,444 సబ్సిడీ కనెక్షన్లు తొలగించిన దుర్మార్గపు ప్రభుత్వం ఇది. ఉత్తరాంధ్రలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు చేసిన న్యాయం ఇదేనా? ఈ లెక్కలను బట్టి చూస్తే ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేసిన ఘనత జగన్‌రెడ్డిదేనని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ సోదరుల నుంచి కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు వసూలుకు వైసీపీ ప్రభుత్వం బలవంతంగా తెగబడింది. 11.10. 2022న ఏపీసీపీ డీసీఎల్ పరిధిలో 1,80,782 ఎస్సీ, ఎస్టీ కనెక్షన్ల నుంచి బకాయిపడ్డ రూ.79 కోట్లు వెంటనే వసూలు చేయాలని ఆ సంస్థ ఎండీ పద్మా జనార్ధన్‌రెడ్డి అత్యంత దుర్మార్గంగా ఒక సర్క్యులర్‌ను విడుదల చేశారు. దళితుల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయడంలో

(మిగతా వివరాలు 7వ పేజీలో)

## జాతిపితకు అవమానం...
# వైసిపినేత కండకావరం!

### మహాత్ముడిని కూడా వదలని ఉన్మాదులు

### టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు దూండి రాకేష్



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 26: గాంధీజీ మహాత్ముడు కాదు.. దుర్మార్గుడని జాతిపితను అవమానకరంగా మాట్లాడిన ఎస్సీ కమీషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌పై దేశ ద్రోహం కేసు పెట్టాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్రఅధ్యక్షుడు దూండీ రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలను యావత్ ఆర్యవైశ్య సమాజం ఖండిస్తోందన్నారు. అధికారమదం తలకెక్కిన వైసిపి ఉన్మాదులు జాతిపితను కూడా వదలడం లేదని దుయ్యబట్టారు. దీనిపై సీఎం జగన్ వెంటనే స్పందించి మహాత్ముడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్సీ కమీషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి. అటువంటి మహనీయుని అవమానిస్తారా? వైసీపీకి గాంధీజీ చెప్పిన అహింస వైసిపినేతలకు నచ్చదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంటే గిట్టదు. వైసీపీ అంటేనే హింసను ప్రేరేపించేపార్టీ అని ప్రజలకు అర్థమైంది. మహాత్ముడికి కూడా వర్గాలు, మతాలు, కులాలు అంగట్టే నీచ సంస్కృతి వైసీపీది. ఇటువంటి రాజకీయపార్టీల వలన బావితరాల భవిష్యత్ ప్రశ్నార్థమౌతుంది. ఇలానే వదిలేస్తే వైసీపీ నాయకులు విద్యార్థులు చదువుకునే పుస్తకాలలో కూడా గాంధీజీ, అంబేద్కర్, పూలేవంటి మహనీయుల చరిత్రలకు బదులుహింసలకు పాల్పడిన రాజారెడ్డి వంటివారి చరిత్రలను ఆదర్శంగా పుస్తకాల్లో ప్రచురిస్తారేమోనని దూండీ రాకేష్ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర సమస్యలపై 28 నుంచి టీడీపీ పోరుబాట

### ఆందోళనల్లో పాల్గొననున్న పార్టీ సీనియర్ నేతలు

విశాఖపట్నం (చైతన్యరథం), అక్టోబర్ 26: ఉత్తరాంధ్ర సమస్యలపై ఈనెల 28వతేదీనుంచి తెలుగుదేశం పార్టీ పోరుబాట పట్టనుంది. ఇందుకోసం నిరసనలు చేపట్టేందుకు ఆరు బృందాలుగా టిడిపినేతలు ఏర్పాటయ్యారు. సీనియర్ నాయకులు సహా మూడు జిల్లాల నాయకులు బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. ఈ నెల 28 నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన తెలియజేయనుంది. 28న రుషికొండ నుంచి నిరసన కార్యక్రమం ప్రారంభమవుతుందని ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ, బుద్దా వెంకన్న తెలిపారు. నిరసన చేపట్టేందుకు పార్టీ నియమించిన బృందాల్లో సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనందబాబు, కిమిడి కళా వెంకటరావుతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన మూడు జిల్లాల నాయకులు సభ్యులుగా ఉంటారని వెంకన్న తెలిపారు. ఈ నెల 28న టీడీపీ నాయకుల బృందం రుషికొండపై విధ్వంసాన్ని పరిశీలించి నిరసన తెలుపుతుంది. 29న దసపల్లా భూముల వద్ద నిరసన చేపడతారు. 30న ఏజెన్సీలో గంజాయి సాగు, అమ్మకాలకు వ్యతిరేకంగా అరకులోయలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తారు. 31న ఏజెన్సీలో అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా పాడేరులో నిరసన చేపడతారు. నవంబరు 1న చక్కెర కర్మాగారాల మూసివేతకు వ్యతిరేకంగా అనకాపల్లిలో నిరసన కార్యక్రమం ఉంటుంది. నవంబరు 3న సాగునీటి ప్రాజెక్టుల నిర్వీర్యంపై హిరమండలం సమీపంలోని గొట్టా బ్యారేజ్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

# వారంతా ఎప్పుడు బిసిలయ్యారు జగన్ రెడ్డీ?

### టిడిపి యువనేత లోకేష్ వ్యంగ్యాస్త్రాలు



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 26: బిసిలకు తామేదో చేశామని గణాంకాలు చెబుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గట్టిగా కౌంటరిచ్చారు. విజయసాయి 'రెడ్డి', సుబ్బా 'రెడ్డి', పెద్ది 'రెడ్డి', సజ్జల రామకృష్ణా 'రెడ్డి' ఎప్పుడు బీసీలుగా మారారు? వీరికి న్యాయం జరిగితే బీసీలకు న్యాయం జరిగినట్టేనా? అంతా జగన్ 'రెడ్డి' మాయ అంటూ లోకేష్ ట్విట్టర్ లో చురకలంటించారు.

# జగన్‌రెడ్డి మోసగాడు, అసమర్థుడని తేలిపోయింది

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో రాశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలపై ఇంత దారుణంగా వ్యవహరించలేదు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై ఉదారంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం నేడు ఆ వర్గాలపై కత్తికట్టి కోట్లరూపాయల వసూలుకు తెగబడింది. పేద వర్గాలపై జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కనికరం లేకపోగా రౌడీయిజం చేస్తూవారి నుంచి బకాయిలు వసూలు చేయాలంటూ సర్కులర్ జారీచేయడం దుర్మార్గం. ఇదేనా జగన్‌రెడ్డి దళిత సోదరులపై కురిపించే కపట ప్రేమ? రూ.2,910 కోట్లు ట్రూ అప్ ఛార్జీలు, రూ. 920 కోట్ల ఎలక్ట్రిసిటీ డ్యూటీ బాదారు. పరిశ్రమలు వాడు కున్న విద్యుత్‌పై ఎలక్ట్రిసిటీ డ్యూటీ డిమాండ్ వసూలు చేస్తారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ డిమాండ్ రూ.123 కోట్లు వసూలు చేస్తే, ఈ ఏడాది రూ.1,043 కోట్లు వసూలు చేశారు. అంటే ఒక్క ఏడాదిలోనే అదనంగా రూ.920 కోట్లు ఎలక్ట్రిసిటీ డ్యూటీ డిమాండ్ పేరుతో అదనపు భారాన్ని మోపారు.

ట్రూ అప్ ఛార్జీల వసూళ్లు మా పరిధిలో ఉండవంటూ పెద్దిరెడ్డి అమాయకంగా మాట్లాడుతున్నారు. విద్యుత్ డిస్కాంల ప్రతిపాదనల వల్లే ట్రూఅప్ ఛార్జీలు నిర్ణయించబడాతాయన్న వాస్తవం ప్రపంచం మొత్తం తెలుసు. ట్రూ అప్ ఛార్జీల బాదుడులో జగన్‌రెడ్డి నెం.1 అన్న విషయం కూడా అందరికీ తెలుసు. ఆగస్టు నెల నుంచి రూ.2,910 కోట్లు ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేయబోతున్నాం అని అధికారులు ముఖ్యమంత్రికి కాలర్ ఎగరేసి చెప్పిన మాట వాస్తవం కాదా పెద్దిరెడ్డి? ఆగస్టులో రూ.92కోట్లు, సెప్టెంబరులో రూ.92.96కోట్లు ఇలా ప్రతినెలా సుమారు రూ.100 కోట్లు వినియోగదారులపై బాదటానికి సిద్ధ మయ్యామని మీ శాఖా అధికారులే చెప్పిన మాట వాస్తవం కాదా పెద్దిరెడ్డి.

**మరో రూ.17,074 కోట్లు అప్పులు చేయడానికి రెడీ**

ఇప్పటికే దాదాపు రూ.8 లక్షల కోట్లకు పైబడి అప్పుల భారాన్ని రాష్ట్రం నెత్తిన రుద్దిన జగన్‌రెడ్డి మరలా కొత్తగా డిస్కంల పేరుతో మరో రూ.17,074 కోట్లు అప్పు చేయడానికి సిద్ధమయ్యాడు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పి.ఎఫ్.సి), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్.ఈ.సీ) ల ద్వారా ఈ రుణాన్ని తాము సేకరించబోతున్నట్లు విద్యుత్‌శాఖా అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఏపీఎస్. పి.డీ.సిఎల్ పేరుతో రూ.12,334 కోట్లు, ఏపీఈపీడీసిఎల్ పేరుతో రూ.2,805కోట్లు,ఏపీసీపీడీసీఎల్ పేరుతో రూ.1935 కోట్లు అప్పులు చేయబోతున్నామని ముఖ్య మంత్రికి తెలియజేసి వారి చిరునవ్వుకు కారణమయ్యారు మన విద్యుత్‌శాఖ అధికారులు. ఇప్పటికే జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడు. అవి చాలవన్నట్లు మరో రూ.17,074 కోట్ల అప్పులకు సిద్దపడటం చూస్తే రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేసేవరకు జగన్ రెడ్డి నిద్రపోయేట్టు లేడు. గత ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మత్స్యకారులకు ఇచ్చిన సబ్సిడీ రూ.494 కోట్లు అయితే, అది కాస్తా ఈ ఏడాది రూ.221 కోట్లకు పడిపోయింది. అంటే ఆక్వా రంగ అభివృద్ధిపై ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీనితో అర్థమైపోతుంది.

వ్యవసాయ మీటర్ల కొనుగోలు పేరుతో వేల కోట్ల రూపాయల రాష్ట్ర సంపదను జగన్ రెడ్డి దోచేస్తున్నారు. విద్యుత్ మీటర్ల పేరుతో రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతూనే ఉంటుంది. టెండర్ల రద్దు డ్రామాలను ఆపి, విద్యుత్ మీటర్ల కొనుగోళ్లను వెంటనే నిలిపివేయాలి. రైతులకు యథావిధిగా ఉచిత విద్యుత్ పథకం కొనసాగించాలి. రైతుల జీవితాలను దుర్భరంగా మారుస్తాం, వారికి అన్యాయం చేస్తామంటే తెలుగుదేశం పార్టీ చూస్తూ కూర్చోదని వైసీపీ ప్రభుత్వాన్ని పట్టాభిరాం హెచ్చరించారు.

# రాష్ట్రంలో పెరిగిపోతున్న సీఐడీ ఆకృత్యాలు, అరాచకాలు

- వైసీపీ గూండాలో, సీఐడీ పోలీసులో తెలియని పరిస్థితి
- భవిష్యత్‌లో దళితులకు నష్టం జరిగే ప్రమాదం
- రాష్ట్రంలో పనిచేయని ఐపీసీ
- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): రాష్ట్రంలో సీఐడీ ఆకృత్యాలు, అచారకాలు అధికమయ్యాయని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...సీఐడీ కేవలం టీడీపీ నాయకులను వేధించడానికి, ఇబ్బంది పెట్టడానికి, అక్రమ కేసులు బనాయించడానికే ఉన్నట్లుంది. వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులను, కార్యకర్తలను కష్టోడియల్ టార్చర్ పెట్టడానికే సీఐడీని వినియోగిస్తున్నట్లు స్పష్టమవుతోంది. సీఐడీ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన వ్యవస్థ. పోలీసుశాఖలో అదొక విభాగం. రాజకీయ పార్టీలకు అనుబంధ విభాగాలు ఉన్నట్లుగా వైసీపీ సీఐడీని అనుబంధ విభాగంగా పెట్టుకున్నట్లు అనిపిస్తోంది. వైసీపీ ప్రజల కోసం పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా లేవు. సీఐడీ రాజకీయపార్టీ చేతిలో పావుగా మారింది. సీఐడీ క్రైం కేసుల్లోని వాస్తవాలను వెలికితీయాల్సివుంది. కానీ,ఆదిశగా ప్రయత్నించడంలేదు. ఎంతో ప్రాధాన్యం కలిగిన, మరుగున పడిపోతున్న కేసులను స్వీకరించవలసిన సీఐడీ మిన్నకుంది. తెలుగుదేశం కార్యకర్తో, నాయకుడో ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెడితే సీఐడీ అధికారులే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. పని గట్టుకుని రాత్రికి రాత్రే వారి ఇళ్ల మీదికి పోతున్నారు.

**వైసీపీ గూండాలో, సీఐడీ పోలీసులో తెలియని పరిస్థితి**

ఇళ్లల్లోకి ఎవరు వస్తున్నారో తెలియని పరిస్థితి. వచ్చేవారు వైసీపీ గూండాలో, సీఐడీ పోలీసులో తెలియడంలేదు.వచ్చినవారు బందిపోటు దొంగలా? పోలీసులా? అనేది కూడా తెలియని పరిస్థితి. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం కేసుల విచారణ సమయంలో యూనిఫాం, బ్యాడ్జి ఉండాలి. కానీ, అవేవీ ఉండడం లేదు. టీడీపీ కార్యకర్తలను అరెస్టు చేయడానికి వచ్చినపుడు ఐడెంటీ కార్డు చూపడంలేదు. సీఐడీ శాఖలోపై నుంచి కింది వరకు ఎస్పీలెవరో, డీఎస్పీ లెవరో అర్థం కావడంలేదు. ఎవరు ఇంటికొచ్చి తీసు కెళ్తున్నారో? ఎవరు ఇంటరాగేట్ చేస్తున్నారో తెలియదు. ఎవరు కోర్టుకి బందోబస్తుకు వస్తున్నారో తెలియదు. దాగుడు మూతలు ఆడుతున్నారు. టీడీపీ కార్యకర్తల్ని, నాయకులను భయభ్రాంతుల్ని చేస్తున్నారు. జగన్, సజ్జల డైరెక్షన్‌లో ఈతంతు జరుగుతోంది. కిందిస్థాయి కానిస్టేబుల్ నుంచి పైస్థాయి అధికారి వరకు చేసే ప్రతిదురాగతానికి సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ బాధ్యత వహించాలి.

## రాష్ట్రంలో పనిచేయని ఐపీసీ

రాష్ట్రంలో ఐపీసీ పనిచేయడంలేదు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిట్టనిలువున పాతర వేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని సీఐడీ అధికారులు గ్రహించాలి. 70సంవత్సరాల ముదుసలి రంగ నాయకమ్మ మొదలుకొని 4 సంవత్సరాల చింతకాయల విజయ్ కుమార్తె పసిపాప వరకు ఎవరినీ వదలకుండా హింసించారు. వారిని ఇంటరాగేట్ చేశారు. డ్రైవర్‌లను చంపుతున్నారు. శిరోముండనాలు, లాకప్ డెత్‌లు వైసీపీ హయాంలోనే జరిగాయి. డాక్టర్ సుధాకర్ ది ప్రభుత్వ హత్యే. పిచ్చి కేసులు పెడుతున్నారు. అమానుషంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నాయకులపై వ్యక్తిగత కక్ష తీర్చుకోవడం మానాలి.చుండూరుకు సంబంధించి ఒక జడ్జిమెంట్ వస్తే దాన్ని సీఐడీ చీఫ్ విమర్శిస్తూ ఒక నవల కూడా రాశారు.అవన్నీ గుర్తు చేసుకోవాలి. జగన్‌రెడ్డికి తాబేదారులా పనిచేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల్ని ఏం చేయలేరు. పెద్దపెద్ద కేసులు ఏం చేశారు?. బాబాయి కేసుకు దిక్కు దివా ణంలేదు. జగన్‌బాబాయి చనిపోతే నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో పెద్దగా వేశారు.దీనిని జగన్ కడుక్కోవాలి.ఏరాష్ట్రంలో జరగనన్ని ఆకృత్యాలు వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని దళితులపై జరిగాయి. పోలీసు వ్యవస్థ మొత్తాన్ని తప్పు పట్టడంలేదు. కేవలం కళంకిత అధికారులు, అత్యుత్సాహం చూపేవారికి మాత్రమే సూచిస్తున్నాం. రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థపై నమ్మకం లేదని జగన్ ఆనాడు చెప్పాడు. ఒకటి న్నర సంవత్సరం తరువాత తెలుగుదేశం పార్టీ తప్పక అధికారంలోకి వస్తుంది, మళ్లీ చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి అవుతారు. జాబితా తయారుచేస్తున్నాం.తరువాత జవాబు చెప్పాల్సివుంటుంది. సోషల్ మీడియాలో పోస్టు ఫార్వర్డ్ చేస్తే పట్టుకుపోతారా? వైసీపీ పెద్ద యంత్రాంగం తయారు చేసుకుంది. నియోజకవర్గానికి ఆరుగురిని పెట్టకున్నారు.పెద్ద ఐప్యాక్‌తో సమాజంలో విషప్రచారం చేస్తున్నారు. వారిపై మాత్రం చర్యలుండవు. వాలంటీర్లు వైసీపీ జేబు సంస్థ, అనుబంధ సంస్థలో పనిచేసినట్లు చేస్తున్నారు. రాజధాని రైతులను అనేక విధాల వేధింపులకు గురిచేశారు.ఏ ఏ కేసులు పెట్టాలని దుర్బిణీ పట్టుకొని వెతికారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అన్నారు, తుస్ మంది. ఇప్పటికీ రాజధాని రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

**భవిష్యత్‌లో దళితులకు నష్టం జరిగే ప్రమాదం**

దళితుడైన చీఫ్ సునీల్‌కుమార్ అనేక మంది దళితులను సీఐడీ డిపార్టుమెంటులో అధికారులుగా పెట్టుకుని వారిచేత ఇంటరాగేట్ చేయిస్తున్నారు. దీని ప్రభావం భవిష్యత్తులో దళిత సమాజంపై పడే అవకాశం ఉంది. భవిష్యత్తులో దళితులు బలిపశువులయ్యే అవకాశముంది. చేసే ఆకృత్యాలనన్నింటిని దళిత కమ్యూనిటీకి అంటగడుతున్నారు. దళితులను ద్వేషించే స్థితి తీసుకొచ్చారు. దుందుడుకు చర్యలకు దిగి టీడీపీ పై కక్షసాధిస్తున్నారు.

టీడీపీ సాక్ష్యాధారాలతో సహా 300కు పైగా ఫిర్యాదులు చేసినా ఫలితంలేదు. ఒక్క కేసుకు దిక్కూ దివాణంలేదు. వైసీపీ నుంచి ఒక్క చిన్న ఫిర్యాదు వచ్చినా సీఐడీ అధికారులు వెంటనే స్పందించి ఆగమేఘలపై చర్యలు తీసుకుంటున్నారు. తరువాత తాము చేసిన తప్పులను సరిచేసుకోవచ్చు అనే భ్రమలో అధికారులున్నారు. ఎవరో వచ్చి ప్రొటెక్ట్ చేస్తారనుకోవద్దు. వైసీపీ రాక్షస క్రీడలకు అంతకంత చెల్లించుకోవాల్సివుంటుంది. చట్టం అందరికీ సమానమనే విషయాన్ని పోలీసులు మరిచారు.

# నూతన వధువుకు పట్టువస్త్రాల బహూకరణ



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 26: ఓ పేదింటి బిడ్డ వివాహానికి పట్టువస్త్రాలు బహుకరించారు తెలుగుదేశం పార్టీనేతలు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో షేక్ మౌలాలి కుమార్తె నిఖా సందర్భంగా పెళ్లి కుమార్తెకి టిడిపినేత కూచిపూడి దేవేందర్ పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఆహ్వాన కమిటీ సభ్యులు హుస్సేన్ బాషా, గుంటూరు పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధి కాలేషా, జిల్లా హ్యూమన్ రైట్స్ విభాగం ఇన్చార్జి మహమ్మద్ రఫీ, మంగళగిరి పట్టణ టిడిపి కార్యదర్శి బైరబోయిన శ్రీనివాస్ యాదవ్, మంగళగిరి పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల నాగేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రాజారావు, షేక్ మౌలాలి, దుర్గారావు, ఇమామ్, సయ్యద్ అహ్మద్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ఇక తప్పుకో

- వివేక హత్యకు నైతిక బాధ్యత వహించు
- హంతకులు భారతీరెడ్డి కుటుంబీకులేనని సీబీఐ అఫిడవిట్
- తేలుకుట్టిన దొంగల్లా తాడేపల్లి ప్యాలెస్ కుక్కలు మౌనం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైతిక బాధ్యత వహించి సీఎం పదవికి రాజీనామా చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. హత్యతో సంబంధం లేదంటే ఇప్పటికైనా హంతకులను అరెస్టు చేయించి జగన్‌రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వివేక హత్య కేసు వేరొక రాష్ట్రానికి బదిలీ చేయాలని డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టు తలుపులు తట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం జగన్‌రెడ్డికి సిగ్గుచేటు. కడప ఎంపీ టికెట్ వైఎస్ కుటుంబంలోనే ఉండాలని వివేక పట్టుబట్టినందుకు భారతీరెడ్డి కుటుంబ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి తదితరులు పక్కా ప్రణాళికతో గొడ్డలితో దారుణంగా నరికి చంపారని సీబీఐ అఫిడవిట్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.

## తేలుకుట్టిన దొంగల్లా జగన్ పెంపుడు కుక్కలు

వివేక హత్య ఉదంతం జగన్‌రెడ్డికి తెలుసని, అందుకే హత్య గురించి జగన్‌రెడ్డి నోరు మెదపడం లేదు. ప్రతిపక్షం చిన్న విమర్శ చేస్తే మొరిగే తాడేపల్లి పెంపుడు కుక్కలు ఈ హత్య గురించి ప్రతిపక్షం బాహాటంగా విమర్శలు చేస్తుంటే ఎందుకు మొరగకుండా తేలుకుట్టిన దొంగల్లా ఉన్నారో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ కేసును సీబీఐ విచారించాలని ప్రతిపక్షంలో ఉండగా కోరిన జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎందుకు ఉపసంహరించుకున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎంపీ అవినాష్‌రెడ్డి, కొంత మంది అదృశ్య శక్తులు కేసును ప్రభావితం చేస్తున్నారని సీబీఐ అఫిడవిట్ లో పేర్కొంది. ఇదే అవినాష్ రెడ్డిని జగన్ అసెంబ్లీ సాక్షిగా వెనకేసుకొచ్చి వంతపాడడం దేనికి నిదర్శనమో జగన్ సమాధానం చెప్పాలి. హంతకులకు జగన్ కొమ్ముకాస్తున్నారనడానికి ఇంతకన్నా వేరే రుజువు అవసరంలేదు.

## జగన్ కనుసన్నల్లోనే వివేక హత్య

వివేక హత్య జరిగిన రోజు విజయసాయిరెడ్డి, అవినాష్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి మీడియా ముందు మాట్లాడిన మాటలు పొంతనలేకుండా ఉన్నాయి. దీన్ని బట్టి హత్య విషయం జగన్‌కు ముందే తెలుసని రుజువవుతుంది. నిజంగా ఈ హత్యకేసుతో తనకు సంబంధం లేకపోతే 43నెలలు ఈ కేసు ఎటూ తేలకుండా ఎందుకు ఉందో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి.జగన్ సొంత చెల్లి షర్మిల ఢిల్లీలో వివేక హత్య కడప ఎంపీ సీటు నేపథ్యంలోనే జరిగిందని బాహాటంగా మీడియా ముందు చెప్పింది. దీనిపై ఇప్పటి వరకు జగన్ నోరెందుకు విప్పలేదు. ఈ మౌనం వెనుక ఆంతర్యమేంటో జగన్ సమాధానం చెప్పాలి.

## ఇక సామాన్యులకు ఏం న్యాయం చేస్తావు జగన్?

సొంత బాబాయ్ హత్య కేసును తేల్చలేక కేసును వేరే రాష్ట్రానికి బదిలీ అయ్యేలా వ్యవహరించిన చేతకాని ముఖ్యమంత్రి సామాన్యులకు ఏం న్యాయం చేస్తాడు? ఈ హత్య కేసు విషయంలో జగన్‌రెడ్డి ఏపీ ప్రభుత్వం పరువును మంటగలిపారు. ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలు సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను ఫార్వార్డ్ చేస్తే అర్ధరాత్రి గోడలు దూకి అరెస్టు చేసే సీఐడీ, వివేక హత్య కేసు విషయంలో ఎందుకు మౌనం పాటించిందో సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ సమాధానం చెప్పాలి. ప్రస్తుత డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి వివేక హత్యకేసు వైపు కనీసం తొంగిచూడలేదంటే హత్య వెనుక ఏహస్తం ఉందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదు.

## సాక్ష్యులను చంపాలని చూస్తున్నది ఎవరు?

వివేక హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని చంపడానికి చూస్తున్నది ఎవరో సీఎం నోరు విప్పాలి. నాకు ప్రాణహాని ఉందని మొత్తుకుంటున్న దస్తగిరి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని సీబీఐ సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో పేర్కొంది. హంతకులతో కలిసి సీబీఐ విచారణాధికారులను బెదిరించడం, అక్రమకేసులు పెట్టడం, బాంబులేసి చంపేస్తామని బెదిరించడం వెనుక ఎవరి హస్తముందో జగన్ చెప్పాలి.

వివేక హత్యకు రూ.50 కోట్లు సుపారీ, అడ్వాన్స్ రూ.5 కోట్లు హంతకులకు ఇచ్చింది భారతీరెడ్డి కుటుంబం కాదా? సీబీఐ తక్షణమే ఈ కేసును విచారణ చేసి హత్యకు సహకరించిన వారిని, హంతకులకు అండగా నిలబడిన వారిని, సాక్ష్యులను చంపాలని చూసిన వారిని, హత్యతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్నప్రతిఒక్కరినీ కటకటాల వెనక్కి పంపాలి. జగన్‌ను సీబీఐ అరెస్టు చేయడానికి ముందే, హత్యకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసి, రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బొండ ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

# 26 ఏళ్లు బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీది

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు 26 ఏళ్ల పాటు అమలు చేసిన ఘనత టీడీపీదని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16,800 మంది బీసీలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోవడానికి కారకుడు బీసీ ద్రోహి జగన్‌మోసపురెడ్డి అని ఆయన బుధవారం ట్విటర్‌లో పేర్కొన్నారు.

**బీసీ ద్రోహి జగన్ రెడ్డి : మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు**

ఆదరణ పథకం ద్వారా 124 కుల వృత్తులకు చెందిన వారికి రూ.964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లను 90శాతం సబ్సిడీతో మా టీడీపీ ప్రభుత్వం అందించిందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆదరణ పథకాన్ని ఆపేసి, లబ్దిదారుల వాటా రూ.47 కోట్లు దారి మళ్లించిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు.

**రెడ్లకు మాత్రమే సామాజిక న్యాయం: మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**

జగన్‌రెడ్డి పాలనలో రెడ్లకు మాత్రమే సామాజిక న్యాయం చేశారు. యూనివర్సిటీ వీసీల్లో 83 శాతం, ప్రభుత్వ సలహాదారుల్లో 71శాతం, ప్రభుత్వ న్యాయవాదుల్లో 53శాతం సొంత సామాజికవర్గానికి కట్టబెట్టిన ఘనుడు జగన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. బీసీలు ఉన్నత పదవుల్లో లేకుండా జగన్‌రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు తీరని సామాజిక అన్యాయం చేశారని మండిపడ్డారు.

# వైసీపీ ఉనికి కోసమే బీసీ ఆత్మీయ సమ్మేళనం డ్రామా

- ఈ సమ్మేళనం ఎందుకో వైసీపీ నేతలు చెప్పాలి
- ఇది బీసీల నయవంచన సమ్మేళనం
- బీసీల సభలో విజయసాయిరెడ్డికి ఏం పని ?
- 56 కార్పోరేషన్లకు కేటాయించిన నిధులెన్ని?
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ



అమరావతి, అక్టోబరు 26(చైతన్యరథం): మూడున్నరేళ్లుగా బీసీలను అణగద్రొక్కుతూ ఇప్పుడు బీసీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో వైసీపీ డ్రామాలాడుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... వైసీపీ నేతలు మూడున్నరేళ్లుగా అన్ని సామాజికవర్గాల ప్రజల్ని పీక్కు తింటున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి ఒక్క సీటు కూడా రాదు. అందుకే ఉనికి కాపాడుకునేందుకు ఆత్మీయ సమ్మేళనం పేరుతో వైసీపీ డ్రామాలాడుతోంది. అసలు బీసీ సమ్మేళనం దేనికి నిర్వహిస్తున్నారో చెప్పాలి? మూడున్నరేళ్లలో 26 మంది బీసీలను పొట్టన పెట్టుకున్నందుకా? 600 మందికి పైగా బీసీలను దాడులు, అక్రమ కేసులతో వేధించినందుకా? 8 వేల ఎకరాల అసైండ్ భూములు లాక్కున్నందుకా? 34వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించినందుకా? రిజర్వేషన్లలో కోత విధించి 16,800 మందిని స్థానిక ప్రజా ప్రతినిధులు కాకుండా అడ్డుకున్నందుకా? ఆదరణ పథకం రద్దు చేసి చేతివృత్తుల వారిని దెబ్బతీసినందుకా? విదేశీ విద్య, ఉన్నత విద్య వంటి పథకాలు రద్దు చేసి బీసీ విద్యార్థులకు ద్రోహం చేసినందుకా? సమ్మేళనం ఎందుకు నిర్వహిస్తున్నారో సమాధానం చెప్పాలి.

**బీసీలను దారుణంగా హత్య చేశారు**

పల్నాడులో శ్రీరాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్‌లను దారుణంగా హత్య చేశారు. రమణయాదవ్‌ని పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలకు గురి చేసి చంపారు. ఇవన్నీ రాష్ట్రంలోని బీసీలకు గుర్తు లేవనుకుంటున్నారా? అనంతపురం జిల్లా, ధర్మవరంలో సంక్షేమ పథకాలపై ప్రశ్నించినందుకు చేనేత కార్మికుడు చంద్రశేఖర్‌ని హత్య చేశారు. మంగళగిరిలో మరో చేనేత కార్మికుడిని చంపేశారు. అనంతపురం జిల్లా బత్తలపల్లిలో అంగన్‌వాడీ భవనం కూల్చొద్దన్నందుకు రాజయ్య యాదవ్‌ని హత్య చేశారు. ప్రకాశం జిల్లాలో పద్మ అనే చేనేత మహిళను వివస్త్రను చేసి అవమానించి ఆత్మహత్యకు పాల్పడేలా చేశారు. ఇవన్నీ బీసీలకు గుర్తులేవకుంటున్నారా?

**బీసీ సమ్మేళనం పేరుతో టీడీపీని తిట్టడమేంటి?**

బీసీ సమ్మేళనం పేరుతో టీడీపీని, చంద్రబాబు నాయుడని తిట్టడం సిగ్గుమాలిన చర్య. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని 4 ప్రాంతాలుగా విభజించి నలుగురు రెడ్లు సుబ్బారెడ్డి, వేమిరెడి ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డిలకు కట్టబెట్టారు. వీరిలో ఒక్కరు కూడా బీసీ లేరు. బీసీల సభలో విజయసాయిరెడ్డికి ఏం పని? అది కూడా రెడ్డే నిర్వహించాలా? ఉత్తరాంధ్ర బీసీల్ని బానిసల్లా చూస్తున్న విజయసాయిరెడ్డి బీసీల్ని ఉద్ధరిస్తున్నట్లు మాట్లాడటం సిగ్గుచేటు. బీసీల్ని ఏం ఉద్ధరించారు? 61 మంది సీఎం సలహాదారుల్లో ఒక్కరైనా బీసీ ఉన్నారా? 900 నామినేటెడ్ పదవుల్లో ఎంత మంది బీసీలున్నారు? చంద్రబాబునాయుడు 9 యూనివర్సిటీలకు వీసీలుగా బీసీలను నియమిస్తే, మీరు ఒక్క బీసీకైనా వీసీ పదవి ఇచ్చారా? టీటీడీ ఛైర్మన్లుగా కళా వెంకట్రావు, పుట్టా సుధాకర్‌యాదవ్ వంటి బీసీలకు చంద్రబాబునాయుడు అవకాశమిస్తే జగన్‌రెడ్డి మాత్రం తన బాబాయి వైవీ సుబ్బారెడ్డికి కట్టబెట్టారు. గతంలో మంత్రి వేణుగోపాల కృష్ణ మోకాళ్లమీద పడి విజయసాయిరెడ్డికి నమస్కారం చేయటం వైసీపీలోని బీసీల పరిస్థితికి అద్దం పడుతోంది. బీసీలు వైసీపీని నమ్మి ఓటేసే పరిస్థితి లేదు. 56 కార్పోరేషన్లు పెట్టా మంటున్నారు వాటికి ఎంత నిధులు కేటాయించారు? బీసీ రిజర్వేషన్లపై టీడీపీ మాట్లాడలేదని తామే బీసీ రిజర్వేషన్లపై మాట్లాడామని విజయసాయి అంటున్నారు. ఆయన ఎక్కడ మాట్లాడారు? తాడేపల్లి ప్యాలెస్ లోనా, అరబిందో ఫార్మాలోనా? టీడీపీ ప్రభుత్వం సెప్టెంబరు 6,2014 న కేంద్రంలో బీసీ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ అభ్యున్నతికి బడ్జెట్ లో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి 20 శాతం నిధులు కేటాయించాలని, జాతీయ వెనుకబడిన తరగుతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించాలని, దేశంలో వెనుకబడిన జనాభా గణన చేపట్టాలని, కేంద్ర ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీనికి విజయసాయిరెడ్డి ఏం సమాధానం చెబుతారు? విజయసాయిరెడ్డి మాయ మాటలు వైసీపీ నేతలే నమ్మరు. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు నేడు వైసీపీలోని బీసీలు అనుభవిస్తున్నారు. బీసీల సంక్షేమానికి టీడీపీ ఏమీ చేయలేదని విజయసాయిరెడ్డి అబద్దాలు చెప్పటం సిగ్గుచేటు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో బీసీల కోసం రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు జంగాకృష్ణమూర్తి, వెన్నపూస గోపాలరెడ్డిలు అడిగిన ప్రశ్నకు వైసీపీ ప్రభుత్వమే సమాధానం చెప్పింది.

**ఇది బీసీల నయవంచన సమ్మేళనం**

అసలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించే అర్హత వైసీపీకి ఉందా? ఇది ఆత్మీయ సమ్మేళనం కాదు. మీరు బీసీల్ని చిత్రహింసలకు గురిచేసినందుకు చిత్రహింసల పండగ, తప్పుడు కేసుల పండగ. ఇది బీసీల నయవంచన సమ్మేళనం. బీసీలు వైసీపీ మాటలు నమ్మేస్థితిలో లేరు. బీసీల అభివృద్ధి టీడీపీ, చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం. రాజధాని అమరావతి ప్రాంతంలో బీసీలు, మైనార్టీలు అధికంగా ఉన్నారన్న కక్షతోనే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశారు. అమరావతిని అభివృద్ధి చేస్తే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతారనే జగన్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పంచుమర్తి అనురాధ మండిపడ్డారు.

# సీఎం పర్యటనను అడ్డుకునేందుకు సిద్ధమైన కార్మికులు

**కృష్ణపట్నం థర్మల్ ప్రైవేటుపరం చేయొద్దని నిరసనలు**

నెల్లూరు (చైతన్యరథం), అక్టోబర్ 26: కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన మూడో యూనిట్ను జగన్మోహన్‌రెడ్డి ఈనెల 27న ప్రారంభించనున్నారు. ప్రైవేటు పరం చేయవద్దంటూ కార్మికులు చేస్తున్న ఆందోళన ఉధృతం చేశారు. అందులో భాగంగా రేపు సీఎం పర్యటనను అడ్డుకునేందుకు కార్మికులు సమాయత్తం అవుతున్నారు. నెల్లూరు జిల్లా నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేట్ పరం చేయవద్దంటూ 278రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. రేపు ముఖ్యమంత్రి జగన్ పర్యటన దృష్ట్యా అడ్డుకునేందుకు కార్మికులు సమాయత్తం అయ్యారు. అందులో భాగంగా నెల్లూరులో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. థర్మల్ పవర్ ప్లాంట్ను ప్రభుత్వ అధీనంలోనే కొనసాగించాలంటూ పరిరక్షణ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ అదానీకి కట్టబెట్టేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. వేల ఎకరాలు ఖాళీ చేయించి. 23వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పూర్తయిన ప్రాజెక్టును నిర్వహణ పేరుతో అదానీకి అంకితం చేయ దం అన్యాయమన్నారు. కార్మికుల ఉద్యమానికి పలు రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు మద్దతు తెలిపాయి. అదానీకి ప్రాజెక్టును సమర్పించడం కోసమే ఆర్నెళ్ల క్రితం యాష్ నిర్వహణ నిలిపేసి రెండు యూనిట్లలో ఉత్పత్తి నిలిచిపోయేలా చేశారని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జేఏసీ నాయకులను రకరకాలుగా బెదిరిస్తున్నారని ఆరోపించారు.

## గోటేటి రామచంద్రరావుకు
# చంద్రబాబు నివాళి



హైదరాబాదు, అక్టోబరు 26(చైతన్యరథం): ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన వద్ద ఓఎస్డీగా పనిచేసిన గోటేటి రామచంద్రరావు బుధవారం మృతి చెందారు. హైదరాబాదులో రామచంద్రరావు భౌతిక కాయానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పుష్పగుచ్ఛంతో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# సమస్యలపై గళమెత్తుతా... వినకపోతే రోడ్డెక్కుతా!

- అవసరమైతే తాడేపల్లి కొంపదాకా నడుస్తా.!
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం), అక్టోబర్ 26: ఆత్మీయ సమావేశాల్లో భాగంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విజయవాడ నగర శివారు జక్కం పూడి కాలనీలోని 127 నుండి 132,98 నుండి 103 బ్లాకుల్లో నివాసముంటున్న కుటుంబాల వారితో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు, మహిళ లు వారు ఎదుర్కొంటున్న సమస్యలను దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాల నీలో మంచినీళ్లు, వాడుకునే నీళ్లు ఎరుపు రంగులో ఉండటం వలన దురదలు, ఎలర్జీ చిన్న పిల్లలకు దద్దుర్లు వస్తున్నాయని, వర్షాలు వస్తే డ్రైనేజీ సమస్యతో సతమతమౌతున్నట్లు దీనికి తోడు పందులు, కుక్కల కాలనీలో స్వైరవిహారం చేస్తున్నాయని మహిళలు వాపోయారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లా డుతూ... గుజరాజ్, పంజాబ్, రాజస్థాన్ నుంచి బతు కుదెరువు కోసం వచ్చి ఇక్కడ జక్కంపూడి కాలనీలో ఉంటున్నారని అన్నారు. గంజాయి బ్యాచ్ దెబ్బకు మహిళలు బయటకు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలను రాజకీయ నాయకులు వదిలేసారు... అధికారులకు, పోలీసులకు బాధ్యత లేదా అని ప్రశ్నిం చారు. మున్నటి వరకు తాగే నీరు సరిగా ఇవ్వలేదు.. నేను వచ్చి అడిగితే రెండు గంటలు ఇస్తున్నారని చెప్పా రు. అధికారుల్లో మార్పు వచ్చేవరకు నేను ప్రశ్నిస్తూనే ఉంటా. అవసరమైతే తాడేపల్లి కొంపవరకు పాదయా త్ర చేస్తానని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నా రు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు ఎం.ధారూ నాయక్, గుంటూరు జిల్లా లీగల్ సెల్ నాయకులు జమ్మిగుంపుల మాధవరావు,స్థానికులు షేక్ రషీద్,పట్ల నాగమణి, పెద్దపూడి శంకర్‌రావు, కట్టా వెంకట రమ ణ, మొహ్మద్ హసీనా, వాహిరి గౌరి, కాత్రోడియా అజయ్,జక్కంపూడిపార్టీ నేతలు గద్దల శివాజీ, అన్నం హనుమంతరావు, బోయిన సుబ్రహ్మణ్యం,పోలు దాసు వెంకట రమణ, షేక్ వలీ, దాసరి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలో అరాచక పాలన

ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెంది దానిని కప్పిపుచ్చుకునేందుకు అరాచక పాలన సాగిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళలపై మూడు న్నర సంవత్సరాల కాలంలో 35వేలకు పైగా అఘా యిత్యాలు నమోదు అయినట్లు తెలిపారు. కోర్టు ఆదే శాలతో రాజధాని రైతులు శాంతియుతంగా పాదయా త్ర చేస్తుంటే మంత్రులు, ఎమ్మెల్యేలతో మహిళా రైతు లను కించపరుస్తూ పోలీసులతో వారి మీద లాఠీ చార్జి చేయించడం ఈ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కోర్టు ఆదేశాలతో రైతుల మహాసంకల్పంతో అరసవల్లి వరకు పాదయాత్ర కొనసాగి తీరుతుందని అన్నారు.

#### జూబ్లీహిల్స్ ప్లాట్ల అవకతవకలపై
## ఎన్టీవి చౌదరికి ఈడి నోటీసులు



హైదరాబాద్ (చైతన్యరథం), అక్టోబర్ 26: జూబ్లీహిల్స్ హౌసిం గ్ సొసైటీ మాజీ అధ్య క్షులు, ఎన్‌టివి చైర్మన్ టి.నరేంద్రచౌదరికి ఎన్ ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ నోటీసులు జారీచేసింది. నవంబర్ 7న ఈడీ విచారణకు హాజరు కావాలని నోటీ సుల్లో పేర్కొంది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్లో అక్రమాలపై నోటీసులు జారీచేసినట్లు సమాచారం. నరేంద్ర చౌదరి సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 1,519 చదరపు గజాల భూమికి సంబంధించి అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. అమెరి కాలో స్థిరపడ్డ శిరీషకు సొసైటీ నిబంధనలు ఉల్లం ఘించి అప్పటి ప్రెసిడెంట్ నరేంద్రచౌదరి, సెక్రటరీ ప్లాటు కేటాయించారు. శిరీష పేరు మీద కేటాయిం చిన ప్లాట్ను శ్రీహరిరావుకు గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చారు. జూబ్లీ హిల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కేటాయించిన ప్లాట్లు, వ్యక్తుల వివరాలతో విచారణకు హాజరుకావాలని నరేంద్రచౌదరిని ఈడీ ఆదేశించింది.

# ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి
### శ్రేణులకు జ్యోతుల నెహ్రూ సూచన

కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 26: కిర్లంపూడి మండలం సోమవారం, కృష్ణవరం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సందర్భం గా నెహ్రూ మాట్లాడుతూ ముందుగా జ్యోతుల నవీన్ పాదయాత్రకు ఘన స్వాగతం అంంచి విజయవంతం చేసిన సోమవారం, కృష్ణవరం గ్రామ టిడిపి నాయకు లకు అభినందనలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని రాబోయే ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదగడానికి గ్రామాల్లో తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించాలన్నారు.



సభ్యత్వ నమోదు, ఓటర్ల నమోదు, ఆధార్‌కు ఓటు హక్కు లింకు చేసుకోవడం వంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ విజయవంతంగా పూర్తి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, జంపన సీతా రామచంద్ర వర్మ, క్లస్టర్ ఇన్చార్జి పాఠం శెట్టి మురళీ కృష్ణ, గంగిరెడ్ల దొరబాబు, మంచి కంటి శ్రీను, వేప కాయల కాశి, గంగిరెడ్ల నాగభూషణం జట్ల వీరబా బు, కొప్పుల వీర్రాజు బోరెడ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

### ప్రతికూల ఆర్థిక పరిస్థితుల్లోనూ

# యుకె స్కాచ్ పరిశ్రమకు జోష్

## ఎగుమతుల్లో 10.5శాతం వృద్ధి



లండన్: వరుస ఎదురుదెబ్బలతో యుకె ఆర్థిక వ్యవస్థ దిగజారినప్పటికీ బ్రిటన్ విస్కీ ఎగుమతుల్లో మాత్ర గణనీయమైన వృద్ధి సాధిస్తోంది. జూలైతో ముగిసిన 12 నెలల్లో 10.5 శాతం పెరుగుదలతో సహా గత రెండేళ్లలో బ్రిటన్ నుండి విస్కీ ఎగుమతుల పరిమాణం భారీగా పెరిగింది. బ్రెగ్జిట్, ఉక్రెయిన్‌లో యుద్ధం, ఇటీవల ప్రధాన మంత్రి లిజ్ ట్రస్ రాజీనామాకు దారితీసిన పన్నుల తగ్గింపు నిర్ణయం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశాయి.అయితే స్కాట్లాండ్ విస్కీ ఉత్పత్తిదారులకు మాత్రం బ్రిటన్‌లో నెలకొన్న పరిణామాలు వరంగా మారి వారి వ్యాపారం గణనీయంగా వృద్ధి చెందుతోంది.అంతర్జాతీయంగా ప్రధాన కరెన్సీలతో బేరీజువేస్తే బ్రిటిష్ పౌండ్ వేగవంతంగా క్షీణించగా, ఇది విస్కీ వ్యాపారులకు అదనపు ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఇక్కడ తయారయ్యే బ్రిటన్ వెలుపల కొనుగోలుదారులకు మరింత సరసమైన ధరలకు లభించడంతో ఎగుమతులు భారీగా వృద్ధి చెందాయి. ఇందుకు కరెన్సీ ప్రధాన ప్రభావాన్ని చూపింది, ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదని స్కాట్లాండ్‌లోని అర్బికె డిస్టిలరీ సహవ్యవస్థాపకుడు జాన్ స్టిర్లింగ్ అన్నారు. బ్రిటన్ నుండి విస్కీ ఎగుమతుల పరిమాణం గత రెండు సంవత్సరా లలో పెరిగింది. ప్రభుత్వ డేటా ప్రకారంజూలైతో ముగిసిన 12నెలల కాలంలో 10.5 శాతం పెరుగుదల నమోదైంది. యుఎస్, ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుండి స్కాచ్‌కి అధిక డిమాండ్ కారణంగా ఎగుమతుల పెరిగాయి. గత ఆరు సంవత్సరాల్లో స్కాట్లాండ్‌లో 20డిస్టిలరీలు కొత్తగా ప్రారంభమయ్యాయి. మొత్తంగా డిస్టిలరీల సంఖ్య 141కి చేరుకుంది.

ఒకవైపు స్కాచ్‌కి డిమాండ్ పెరగడం, ఇదే సమయంలో పౌండ్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో బలహీనస్థాయిల వద్ద ట్రేడవుతుండటం స్కాచ్ ఉత్పత్తిదారులకు కలిసివచ్చింది. గత నెలలో పౌండ్ విలువ యుఎస్ డాలర్‌తో పోలిస్తే %వి%1.035కి పడిపోయింది. ట్రస్ తీసుకున్న ఆర్థిక పునర్నిర్మాణ చర్యలు బెడిసికొట్టిన కారణంగా డాలర్‌తో పోలిస్తే పౌండ్ విలువ రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయింది. ట్రస్ ప్రకటించిన పునర్నిర్మాణ ప్రణాళికలో ˝45 బిలియన్ల (%వి%50 బిలియన్లు) పన్నుల కోతలు ఉన్నాయి. ఈ పరిణామాలు పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురిచేసింది. జరగబోయే ప్రమాదాన్ని ఆలస్యంగా గుర్తించిన ట్రస్ ప్రభుత్వం దాదాపు అన్ని ప్రణాళికాబద్ధమైన కోతలను రద్దు చేసింది. అయితే యుఎస్, ఫ్రాన్స్, తైవాన్, భారతదేశం, సింగపూర్, చైనాలలో ఉపయోగించే ప్రధాన కరెన్సీలతో పోలిస్తే పౌండ్ విలువ భారీగా క్షీణించింది.

### పెరిగిన స్కాచ్ ఎగుమతులు

జూలైతో ముగిసిన సంవత్సరంలో ప్రభుత్వ డేటా ప్రకారం విలువ ఆధారంగా 18 శాతం విస్కీ ఎగుమతులు యుఎస్ కి వెళ్లాయి. ఈయు నుండి వైదొలగాలని 2016లో ఓటు వేసినప్పటి నుండి బ్రిటన్ బలహీన ఉత్పాదకత, తక్కువ వేతన వృద్ధి, కార్మికుల కొరత, అస్థిరమైన వ్యాపార పెట్టుబడులు వంటి వ్యవస్థాగత ఆర్థిక సమస్యలను కూడా ఎదుర్కొంటోంది. సెప్టెంబరుతో ముగిసిన సంవత్సరానికి దేశంలోని ప్రధాన వినియోగవస్తువుల ధరలు 10.1 శాతం పెరిగాయని ప్రభుత్వం బుధవారం నివేదించింది. ఇది గత 40 సంవత్సరాల్లో ఆహారపదార్థాల అతిపెద్ద పెరుగుదలను నమోదు చేసింది. అధిక ద్రవ్యోల్బణం, వినియోగదారుల వ్యయం వ్యాపార పెట్టుబడిలపై ప్రభావం చూపి ఉండవచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనా వేసింది. మారిన పరిస్థితుల నేపథ్యంలో బ్రిటీష్ ఆర్థిక వ్యవస్థ ఈ సంవత్సరం 3.6 శాతం వృద్ధి నుండి వచ్చే ఏడాది 0.3 శాతానికి తగ్గుతుందని అంచనావేశారు.

### లాభాలను ఆస్వాదిస్తున్నాం!

ఈ పరిస్థితుల్లో కూడా జేమ్స్ ఈడీ వంటి విస్కీ కంపెనీలు ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోగలిగాయి. మొత్తంమీద గత రెండు, మూడు సంవత్సరాల విస్కీ అమ్మకాలను పరిశీలిస్తే మేము నమ్మశక్యం కాని ఉత్సాహవంతమైన వ్యాపార వృద్ధిని ఆస్వాదిస్తున్నామని అని జేమ్స్ ఈడీ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ రూపెర్ట్ పాట్రిక్ చెప్పారు. ఇటీవలి సంవత్సరాల్లో చిన్న డిస్టిలరీలను కొనుగోలు చేసిన కొన్ని దిగ్గజ కంపెనీల ప్రకటనలు యువ వినియోగదారులను విస్కీ వైపు ఆకర్షించడంలో సహాయపడ్డాయని పాట్రిక్ చెప్పారు. ఉదాహరణకు ఆల్కహాలిక్ పానీయాల కంపెనీ డియాజియో తన విస్కీ డిస్టిలరీ లగావులిన్ కోసం గత వారం విడుదల చేసిన ప్రకటన పార్క్స్ అండ్ రిక్రియేషన్ లో నటుడు నిక్ ఆఫర్‌మాన్ కనిపించాడు. అతను డిస్టిలరీ మాస్టర్ బ్లెండర్‌తో ఇన్‌స్టాగ్రామ్ లైవ్ టేస్టింగ్‌ను కూడా నిర్వహించాడు. మేము స్కాచ్ గురించి పాత మూస పద్ధతుల్లో కొన్నింటిని విస్మరించామని అనుకుంటున్నాను, ఇది ఖచ్చితంగా కొన్ని మార్కెట్‌లలో సహాయపడింది అని పాట్రిక్ చెప్పారు.

### బైడెన్ నిర్ణయం కూడా కారణమే!

పరిశ్రమకు సంబంధించిన వాణిజ్య సంస్థ అయిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ ప్రకారం మొత్తం తయారీలో 90 శాతం స్కాచ్ ఎగుమతి అవుతుంది. స్కాచ్ కు యుఎస్ అత్యంత విలువైన మార్కెట్. అమెరికా అధ్యక్షుడు బిడెన్ స్కాచ్ విస్కీపై ట్రంప్ హయాంలో ఉన్న సుంకాలను నిలిపివేసిన తర్వాత అమెరికాకు గత ఏడాది కాలంలో దాదాపు ˝1 బిలియన్ (%వి%1.1 బిలియన్) విస్కీ ఎగుమతి చేశారు. స్కాట్లాండ్‌లోని ఇయాన్ మాక్లియోడ్ డిస్టిలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లియోనార్డ్ రస్సెల్ మాట్లాడుతూ పౌండ్ బలహీనత విస్కీ ఎగుమతులకు మంచిదని తాను భావిస్తున్నానని, అయితే గ్రేటర్ చైనా నుండి ప్రీమియం స్కాచ్ విస్కీకి డిమాండ్ పెరగడం తన కంపెనీ వృద్ధికి కలిసి వచ్చిందని ఉందని అన్నారు.

బలహీనమైన పౌండ్ విలువ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చగలిగినప్పటికీ యునైటెడ్ స్టేట్స్ నుండి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలకు ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. ఒక బ్రిటిష్ పౌండ్ ఒక సంవత్సరం క్రితం కంటే డాలర్లలో 19 శాతం తక్కువగా కొనుగోలు చేసింది. కానీ విస్కీ తయారీదారులకు ఇతర వ్యాపారులతో పోలిస్తే దిగుమతి భారం తక్కువ. ఎందుకంటే బార్లీ వంటి ముడి పదార్థాలు ఎక్కువగా స్వదేశానికి చెందినవే. బ్రిటీష్ వాహన తయారీదారులు, ఇతర వ్యాపారులు దిగుమతి చేసుకున్న భాగాలపై ఎక్కువగా ఆధారపడుతుండగా, ఇటువంటివి మరింత ఖరీదైనవిగా మారాయి. 1980ల నుండి క్షీణిస్తున్న పౌండ్ విలువ ఎగుమతి-కేంద్రీకృత వ్యాపారాలకు సరిపడా స్థిరమైన, బలమైన పనితీరుతో రూపాంతరం చెందలేదని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ పాలసీ ప్రొఫెసర్ డయానా కోయిల్ అన్నారు.

జాతీయం
NATIONAL NEWS

# మనం ఎంత శ్రమించినా దైవ కృప ఉండాలి





## కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మల్లిఖార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ, అక్టోబరు 26: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ ఖర్గే బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 24 ఏళ్ళ తర్వాత గాంధీయేతర కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈనెల 17న జరిగిన ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో శశిథరూర్ పై మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించారు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంక సమక్షంలో జాతీయాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సీడబ్ల్యూసీ సభ్యులు, ఎంపీలు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. కాగా, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున ఖర్గే తొలి రోజే కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాక మండలిగా ఉన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆ పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో కూడిన 47 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

## కోయంబత్తూరు కారు పేలుడు కేసు ఎన్ఐఏకు అప్పగింత

**తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నిర్ణయం**

చెన్నై,అక్టోబరు 26: కోయంబత్తూరు కారు పేలుడు కేసును తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు అప్పగించారు. కేసు దర్యాప్తును ఎన్ఐఏకు అప్పగించాలని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై డిమాండ్ చేయడంతో సీఎం స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.కోయంబత్తూరులో కొట్టాయ్ ఈశ్వరన్ దేవాలయం వద్ద ఈ నెల 23న ఓ మారుతి 800 కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ సంఘటనలో జమేజా ముబిన్ (25) ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి ఐదుగురిని మంగళవారం అరెస్టు చేశారు.

## ◆ కరెన్సీ నోట్లపై దేవతామూర్తుల రూపాలు ముద్రించాలి
## ◆ కేంద్రానికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 26:మనం ఎంత శ్రమించినా మన ప్రయత్నానికి దేవుని ఆశిస్సులు ఉండాలని, అందువల్ల మన కరెన్సీ నోట్లపై మహాత్మా గాంధీ ఫొటోతో పాటు లక్ష్మీదేవి, విఘ్నేశ్వరుడి ఫొటోలను ముద్రించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ముద్రించే నోట్లపై హిందూ దేవుళ్ళ రూపాలను ముద్రించాలని కోరుతున్నట్లు తెలిపారు.

ఈ ఇద్దరు దేవుళ్లు సిరిసంపదలకు మూలమని, అందువల్ల వారి రూపాలు ముద్రిస్తే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇండోనేషియాలో ముస్లింలు అధికంగా ఉన్నారని, హిందువులు రెండు, మూడు శాతం మాత్ర మే ఉన్నారని, అయినప్పటికీ ఆదేశంలో కరెన్సీ నోట్లపై విఘ్నేశ్వరుడి ఫొటో ఉంటుందని తెలిపారు. ఇండోనేషియా ఆ పని చేసినపుడు, మనం ఎందుకు చేయలేమని ప్రశ్నించారు. మన దేశ కరెన్సీ నోట్లపై మహాత్మా గాంధీ ఫొటోతోపాటు లక్ష్మీదేవి, విఘ్నేశ్వరుడుల ఫొటోలను ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై తాను త్వరలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని చెప్పారు. మనం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, దేవుళ్లు, దేవతలు మనల్ని ఆశీర్వదించకపోతే మన ప్రయత్నాలు సత్ఫలితాలివ్వవని అన్నారు. కేజ్రీవాల్ చెప్పారు.

### ఇది కేజ్రీవాల్ రాజకీయ జిమ్మిక్కు: బీజేపీ

కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ జిమ్మిక్కు ఇదని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని అంటున్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణాన్ని వ్యతిరేకించినవారు ఇప్పుడు కొత్త ముసుగు ధరించి వస్తున్నారని ఎంపీ, బీజేపీ ఢిల్లీ శాఖ మాజీ అధ్యక్షుడు మనోజ్ తివారీ ఆరోపించారు.

## హిజాబ్ ధరించిన ముస్లిం మహిళ భారత ప్రధాని కావాలి

### ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ



బీజాపూర్, అక్టోబరు 26: హిజాబ్ ధరించిన ఒక ముస్లిం మహిళను భారత ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. కర్ణాటకలో త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం బీజాపూర్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశ వైవిధ్యాన్ని, ముస్లిం గుర్తింపును అంతం చేయడమే బీజేపీ అసలు ఎజెండా అని ఆయన ఆరోపించారు. సబ్కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే ప్రధానమంత్రి మాటలన్నీ ఉత్తవేనని చెప్పారు. కాగా, హిజాబ్ ధరించిన ముస్లిం మహిళ ప్రధాని కావాలన్న వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి షెహ జాద్ పూనావాలా స్పందించారు. ఒవైసీపై విరుచుకు పడ్డారు. హిజాబ్ ధరించిన మహిళ ఎంఐఎం పార్టీ అధ్యక్షురాలు ఎప్పుడు అవుతుందని ప్రశ్నించారు. ఒవైసీ కోరిక అక్కడ నుంచే ఎందుకు మొదలు కాకూడదని షెహజాద్ ట్వీట్ చేశారు.




# రిషి సునాక్‌కు సవాళ్ల స్వాగతం

## కెనడా నూతన కౌన్సిలర్‌గా భారతీయ సంతతి సిక్కు మహిళ నవజీత్



టొరంటో: అంతర్జాతీయంగా భారతిసంతతి నేత లు సత్తా చాటుతూ విజయ పరంపరను కొనసాగిస్తు న్నారు. కెనడాలోని బ్రాంప్టన్ సిటీకి ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా రెస్పిరేటరీ థెరపిస్ట్ నవజిత్ ఎన్నికయ్యారు.

నవజిత్ కౌర్ బ్రార్ ఇండో–కెనడియన్ హెల్త్ కేర్ వర్కర్ గా పనిచేస్తున్నారు. కెనడాలోని బ్రాంప్టన్ సిటీ సిటీ కౌన్సిలర్‌గా ఎన్నికైన మొదటి తలపాగా ధరిం చిన సిక్కు మహిళ నవజీత్ కౌర్. రెస్పిరేటరీ థెరపిస్ట్ అయిన బ్రార్ 2, 6 వార్డుల్లో గెలుపొందిన తర్వాత ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో బ్రాం ప్టన్ నగర కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. నవజీత్ కౌర్ తన ప్రచారంలో భాగంగా, ఆమె గత రెండు నెలల్లో 40వేల కుటుంబాల తలుపులు తట్టారు, 22,500 మంది నివాసితులతో మాట్లాడారు.

"నేను నవజీత్ కౌర్ గురించి చాలా గర్వపడుతు న్నాను. మహమ్మారి సమయంలో ఆమె నిస్వార్థంగా, అంకితభావంతో కూడిన ఫ్రంట్‌లైన్ హెల్త్ కేర్ వర్కర్. ఆమె ప్రజా సేవ కోసం ముందుకు వచ్చింది. ఆమె బ్రాంప్టన్ సిటీ కౌన్సిల్‌కి అసాధారణమైన జోడింపుగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను" అని బ్రాంప్టన్ మేయర్ ప్యాట్రిక్ ట్వీట్ చేశారు. బ్రాంప్టన్ లో మరో సిక్కు అభ్యర్థి గురుపర్తాప్ సింగ్ టూర్ 9,10 వార్డులలో తన ప్రత్యర్థి గుర్‌ప్రీత్ ధిల్లాన్‌ను 227 ఓట్ల తేడాతో ఓడించాడు. బ్రాంప్టన్ పౌర ఎన్నికల కోసం 40 మంది పంజాబీలు పోటీలో నిలిచారు. 354,884 మంది అర్హులైన ఓటర్లలో 87,155 మంది మాత్రమే ఓటు వేయడానికి హాజరయ్యారని ప్రముఖ వార్తాసంస్థ పేర్కొంది. ఇది మొత్తం ఓట్లలో 24.56 శాతం మాత్రమే. "దీపావళి రోజున ఎన్నికలు జరగడం చాలా సమస్యాత్మకం, ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడూ తక్కువ ఓటింగ్ శాతం నమోదవుతుంది" అని గురుప్రతాప్ సింగ్ టూర్ అన్నారు.

- ఆర్థిక సంక్షోభంనుంచి గట్టెక్కించడమే అతిపెద్ద సవాల్
- రష్యా విషయంలోనూ కఠినంగా వ్యవహరించే అవకాశాలు

లండన్ : బ్రిటన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రిషి సునాక్‌కు ఎన్నో సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం, సమ్మెలు, అక్రమ వలసలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సవాళ్లను రిషి సునాక్ ఏ విధంగా ఎదుర్కొంటారనే విషయాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. బోరిస్ జాన్సన్ రాజీనామాతో బ్రిటన్ ప్రధానిగా ఎన్నికైన లిజ్ ట్రస్ 45 రోజులు గడవకముందే తన పదవిని వీడాల్సి వచ్చింది. దీంతో మూడు నెలల్లోనే బ్రిటన్ మూడో ప్రధానిని చూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో భారత సంతతి వ్యక్తి రిషి సునాక్‌కు అతి చిన్న వయసులోనే ప్రధాని బాధ్యతలు చేపట్టే అవకాశం దక్కింది. దీంతో ఆర్థిక, రాజకీయ సంక్షోభాలను చవిచూస్తోన్న బ్రిటన్ ప్రజలు రిషి సునాక్‌పైనే ఆశలు పెంచుకున్నారు. ముఖ్యంగా పెరుగుతోన్న ద్రవ్యోల్బణం, సమ్మెలు, పార్టీలో ఐక్యత, ఉక్రెయిన్ యుద్ధం వంటి ఎన్నో సవాళ్లు రిషి సునాక్‌కు స్వాగతం పలుకుతున్నాయి.

**ఆర్థిక సంక్షోభం :** కొంతకాలంగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బ్రిటన్‌ను ఈ పరిస్థితుల నుంచి గట్టెక్కించడమే రిషి ముందున్న అతిపెద్ద సవాల్. బ్రిటన్ ద్రవ్యోల్బణం 10శాతం మించిపోతోంది. జీ7 దేశాల్లో ఇదే అత్యధికం. ఇంధన టారిఫ్‌లు, ఆహార ధరలకు రెక్కలొస్తున్నాయి. సంపాదన తగ్గుతూ జీవన వ్యయం పెరుగుతోందని పౌరులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితులను చక్కదిద్దేందుకు మినీ బడ్జెట్ పేరుతో లిజ్ ట్రస్ ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విఫలమయ్యాయి. ఆమె నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణించింది. ఇలా మాంద్యం భయాలు నెలకొన్న బ్రిటన్‌లో మార్కెట్లను శాంతపరచి, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని నింపడమే రిషి ముందున్న అసలైన సవాల్.

**సై అంటున్న సమ్మెలు :** ధరల పెరుగుదలతో బ్రిటన్ ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రైల్వేతోపాటు ఇతర రంగాల్లోని యూనియన్లూ సమ్మెలకు పిలుపునిస్తున్నాయి. జీతాల పెంపు, ఉద్యోగ భద్రత, పని వేళలపై రైల్వే యూనియన్ సమ్మెకు సిద్ధమైంది. జీతాలు, పెన్షన్లపై యూకే ఉన్నత విద్యావిభాగం సిబ్బంది కూడా ఆందోళనలకు జై కొట్టారు. 150 యూనివర్సిటీల్లోని సుమారు 75వేల మంది క్రిస్మస్‌కు ముందే సమ్మెకు దిగాలని నిర్ణయించారు. కీలక ఆరోగ్య విభాగమైన నేషనల్ హెల్త్ సర్వీస్ సమ్మెకు సిద్ధమైంది. రాయల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్..తన 106 ఏళ్ల చరిత్రలో ఇలా చేయడం ఇదే తొలిసారి. వీటితోపాటు పోస్టల్, టెలికాం, వైద్య రంగాల్లోని యూనియన్లు సమ్మెకు సై అంటున్నాయి.



**పార్టీలో ఐక్యత :** దేశం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోన్న వేళ.. కన్జర్వేటివ్ పార్టీలో ఐక్యత కొరవడింది. పార్టీ నాయకుడైన ప్రధానమంత్రి తీసుకునే పలు నిర్ణయాలపై సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్ అధికారంలో ఉన్న సమయంలో ఇవి స్పష్టంగా కనిపించాయి. ఇటువంటి తరుణంలో పార్టీని ఐకమత్యంగా నడిపించడం కూడా తన ప్రధాన కర్తవ్యమని రిషి సునాక్ తన ప్రచారంలో పదే పదే చెప్పారు. అందుకు అనుగుణంగా పార్టీలో ఐక్యత తెచ్చి.. సంక్షోభం నుంచి బయటపడేయడంతోపాటు వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ విజయానికి కృషి చేయడం రిషి ముందున్న మరో సవాల్ అని చెప్పక తప్పదు.

**కలవరపెడుతోన్న వలసలు :** బ్రిటన్ కొత్త ప్రధానికి అక్కడి వలసల అంశం కూడా ఓ సవాలుగా మారినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే సుమారు 30వేల మంది దేశంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇటువంటి వలసలపై ఓ కొత్త విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు రిషి సునాక్ ఇదివరకు తెలిపారు. శరణార్థులపై ఓ స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తామని, ఆశ్రయం కోసం వచ్చే వారి సంఖ్యపై వార్షిక నియంత్రణ తీసుకొస్తామని చెప్పారు. అక్రమంగా దేశంలోకి వచ్చే వారిని గుర్తించడం, పర్యవేక్షించడం కోసం ప్రత్యేక ప్రణాళికను తెస్తానని రిషి సునాక్ గతంతో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా వలస విధానాలను ఏ మేరకు అమలు చేస్తారనే విషయం చూడాల్సి ఉంది.

## మీ సమిష్టి కృషే పార్టీ బలోపేతానికి నాంది : మాలేపాటి సుబ్బానాయుడు



కావలి (చైతన్యరథం) అక్టోబర్ 26: సమిష్టి కృషే పార్టీ బలోపేతానికి నాంది అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 5వ క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వార్డు ముఖ్య నాయుకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు ప్రతి ఒక్కరితో మాట్లాడి తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమ వంతుగా అందించు సలహాలను స్వీకరించారు. ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని వచ్చిన వారికి సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన సత్తా చాటి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందుకు ముఖ్యంగా పట్టభద్రుల ఎన్నికలకు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో జరిపించాలని తెలిపారు. ఈ సమావేశంలో 5వ క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి కంచర్ల రఘుబాబు, యూనిట్ ఇంచార్జ్ లు మంచాల ప్రసాద్, తటవర్తి వాసు, షేక్ రఫీ, వేటూరి శివ, బూత్ కన్వీనర్లు కూరపాటి శ్రీనివాసులు, తోట కళ్యాణ్ రావు, మక్కెన హరిబాబు, పులివర్తి రవీంద్ర, బెజవాడ రవీంద్ర, గొర్రెపాటి బ్రహ్మయ్య, తుళ్లూరు శ్రీనివాసులు, మల్లవరపు శివ, ఘట్టమనేని మనోహర్, కె మనోజ్, గొట్టిపాటి విష్ణు, మహమ్మద్ హుస్సేన్, మద్దసాని మల్లికార్జున, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలపై ప్రొద్దుటూరులో తెలుగుయువత అవగాహన సదస్సు



ప్రొద్దుటూరు (చైతన్యరథం) అక్టోబర్ 26: రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రొద్దుటూరులోని గీతం కాలేజీలో పార్టీ శ్రేణులు కోరారు. రాంగోపాల్‌రెడ్డిని బలపరుస్తూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు బుధవారం ప్రొద్దుటూరులోని గీతం కాలేజీ నందు పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా టీచర్‌లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నేతలు సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు ద్రోహం చేస్తోన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం

● కాలవ శ్రీనివాసులు మండిపాటు



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 26: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో వెనుకబడిన వర్గాల వారు తీవ్ర దోపిడీకి, పీడనకు గురువుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు ప్రాధాన్యత, మంత్రి పదవులు, ఇచ్చామని వైసీపీ ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇటు పాలనలో, అటు పార్టీలో బీసీలకు నిజమైన భాగస్వామ్యం లేనే లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని ముగ్గురు రెడ్లకు రాసిచ్చారని దుయ్యబట్టారు. విజయసాయిరెడ్డి, వై.వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డిల కనుసన్నల్లో పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ వీళ్ల మాటే చలామణి అవుతున్న నేపథ్యంలో బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఎక్కడుందో చెప్పాలని జగన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రెడ్ల రాజ్యంలో బీసీల మాట చెల్లుబాటు అయ్యే పరిస్థితి ఉండదన్నారు. మూడేళ్ల జగన్ రెడ్డి ఏలుబడిలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల్లో బీసిల రిజర్వేషన్లను 34నుండి 24శాతానికి తగ్గించడంతో పాటు కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి అడుగడునా వైసిపి ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేస్తోందన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాల నిరుద్యోగులకు రాయితీ ఋణాలు, రైతులకు సబ్సిడీ కింద ట్రాక్టర్లు ఇచ్చే అవకాశం ఉందా? అంటూ జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. బిసిలకు ఉపయోగం లేని కార్పొరేషన్లు ఎందుకని నిలదీశారు. అడుగడునా బీసీలను వంచిస్తూ, నమ్మకద్రోహం చేస్తూ బీసీల సభల ద్వారా ఏమి ఉపయోగం ఉందో చెప్పాలని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు 8 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చి వారికి స్వేచ్ఛ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వారికి కేటాయించిన శాఖలో పూర్తిగా సదరు మంత్రుల ఆదేశాలతో, నిర్ణయాలతో పనులు జరిగేవన్నారు. జగన్ పాలనలో ఉన్న బీసీ మంత్రులు వాళ్ల శాఖలకు సంబంధించి స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయం, పరిపాలన రెడ్ల చుట్టూనే జరుగుతొందన్నారు. బీసీలకు సంబంధించిన సమావేశాల్లో సజ్జల రామకృష్ణ రెడ్డి నిర్ణయాలు తీసుకోవడం,ధర్మోపదేశాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డికి సమాధానం చెప్పడానికి రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన బీసీలు సంసిద్ధమవుతున్నారన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు వివిధ రూపాల్లో జరుగుతున్న అన్యాయలపై, తమ ప్రమేయం లేకుండా తీసుకొంటున్న నిర్ణయలపై బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. వాల్మీకి/ బోయల ఎస్టీ జాబితాకు సంబంధించి ఏకసభ్య కమిషను కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, పెద్దారెడ్డి తదితర రెడ్ల కనుసన్నల్లో నియమించడం బీసీల గొంతు కోయడమే అవుతుందన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి సంబంధించిన మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పిచైర్మన్ గిరిజమ్మ లను ఏకసభ్య కమిషన్ నియామకం విషయంలో కనీసం పలకరించిన పాపన పోలేదన్నారు. రాష్ట్రంలో రెడ్ల పెత్తనం ఎలా జరుతుందో ఈ సంఘటనే పెద్ద ఉదాహరణగా భావించవచ్చు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్న బీసీ నాయకులు అంతా ఉత్సవ విగ్రహల్లా ఉన్నారన్నారు. బిసిలకు అసలు సిసలైన రాజకీయ వేదిక తెలుగుదేశమేనన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే బీసీలు గర్వంగా తలెత్తుకొని తిరగగలరని తెలిపారు. బీసీల ద్రోహి, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా అణచివేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బీసీలందరు ఏకాభిప్రాయంతో ఉన్నారని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# యువతరంపై అక్రమకేసులు తీవ్ర ప్రభావం చూపుతాయి

● రావిపాటి సాయికృష్ణను పరామర్శించిన టీడీపీ మైనార్టీ సెల్ నేతలు



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 26: యువతరంపై సీఐడీ అక్రమకేసులు ప్రజాస్వామ్యంలో భావి భారతావనిపై తీవ్ర ప్రభావం చూపుతాయని గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని, రాష్ట్ర మైనార్టీ అధికార సెల్ ప్రతినిధి కే.ఎమ్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీలు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తెలుగు అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణపై సిఐడి పెట్టిన అక్రమ కేసులు ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీఐడీ అక్రమ కేసులు ఎదుర్కొంటున్న రావిపాటి సాయి కృష్ణను పరామర్శించి యావత్ ముస్లిం సమాజం సాయి కృష్ణకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికారి ప్రతినిధి కేఎంఈ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీ మాస్టర్, గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ నాయుబ్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్ఎంఎస్ ఇలహి. 6వార్డ్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ వలి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలి బుద్ధప్రసాద్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు




● డీఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 26: నియోజకవర్గ పరిధిలోని కోడూరు, నాగాయలంక మండలాలలో ముంపుకు గురయ్యి సుమారు 4,000 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని, గడిచిన 3 సంవత్సరాలుగా రైతులు పంట నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షపై కొందరు అసత్య, ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెడుతూ పైసాచికానందం పొందుతున్నారని ఈ ఘటనపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ డిఎస్పీకి పలువురు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను డిఎస్పీకి ఇచ్చి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్, బర్మా శ్రీను, షేక్ బాబావలి, పులిగడ్డ నాంచారయ్య, లుక్కా శ్రీను, దాసినేని శ్రీను, వెరుగు సోమిరెడ్డి, దాసినేని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన

● నూజివీడులో ఇంటింటికి ప్రచారం



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 26: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా బుధవారం నూజివీడు పట్టణం 14వ వార్డు బాపునగర్‌లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఏలూరు మాజీ ఎంపీ గౌరవనీయులు మాగంటిబాబుతో కలిసి పర్యటించారు. ఈ మేరకు ప్రజావ్యతిరేక పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని కోరారు. ఈ మేరకు ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, నూజివీడు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీనివాసరావు, టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీర కుమార్, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, తిరుమలశెట్టి సాధన లక్ష్మీ ప్రవంతి, 14వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొద్దు రాజు, లాగు కుమార్ బాబు, మరిదు నాగేంద్ర రావు, సాంబశివరావు, జయలక్ష్మి, చింతపాటి ఏడుకొండలు, చల్లిపాము వెంకటేశ్వరరావు, గొల్లు దుర్గా దేవి, జాలాది సుధారాణి, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, అన్నే నాని, కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ (నాని), నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, షేక్ వజీర్, రాయి రంగారావు, గోళ్ళ చింతలు, షేక్ మునాఫ్, కాటూరి దుర్గ ప్రసాద్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ మొదటి వారం లోపు పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించాలి

● వెలగపూడి రామకృష్ణబాబు డిమాండ్



విశాఖ తూర్పు (చైతన్యరథం) అక్టోబర్ 26: జగన్‌కు చిత్తశుద్ధుంటే తూర్పు నియోజకవర్గంలో పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను వెంటనే లబ్దిదారులకు అందించాలని విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు డిమాండ్ చేశారు. పేదలు అంటే కనికరం లేని ప్రభుత్వం ఇదేనని, తూర్పు నియోజక వర్గంలో 3210 ఇళ్ళు ఇచ్చినట్టు టిడ్కో రిపోర్ట్‌లో చూపించారని, ఇప్పుడు 120 ఇల్లు చూపిస్తున్నారని అసలు ఎక్కడ పొంతన లేని లెక్కలు చెబుతూ ప్రజల్ని పిచ్చివాళ్లను చేస్తున్నారని అన్నారు. విశాఖలో విలువైన భూములు కబ్జా చేస్తూ... లబ్ధిదారులకు 50 కిలోమీటర్లు దూరంలో రెడ్డిపల్లిలో స్థలాలు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు విలువైన భూములు ఇవ్వకుండా కొట్టేసే ఆలోచనలో ఉన్నారు. ఒక్క విశాఖలో ప్రభుత్వ పథకాలకు భూములు కోనే అనుమతి ఇవ్వలేదు. 225 చదరపు అడుగులు జగనన్న ఇల్లు కట్టేస్తారా? కనీసం నిద్ర పోవడానికి ఒక మంచం కూడా వేసుకునే అవకాశం లేని ఇల్లు ఇస్తారా. ఈ నెల 28 నుంచి ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు మీద పోరాటం చేస్తాం. నవంబర్ రెండో వారం వరకు వేచి చూస్తాం.. జివిఎంసి అధికారులు పేదల ఇళ్ల విషయంలో నిర్ణయం తీసుకోకపోతే... ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని రామకృష్ణబాబు హెచ్చరించారు.

# భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన సదస్సు



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 26: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించాలని శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సూచించారు. బుధవారం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ప్రతిఒక్కరూ తమ ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ ఒడ్డెర సంఘం నాయకులు దేవర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం



గిద్దలూరు (చైతన్యరథం) అక్టోబర్ 26: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ సమావేశానికి గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వంపై పోరాటం చేసి సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. ఈ మూడేళ్ళ వైసీపీ పరిపాలనలో ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని పేద బడుగు బలహీన వర్గాలకి ఆపన్న హస్తం అందిస్తామని అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం అదే పేద బడుగు బలహీన వర్గాలను అదో పాతాళానికి తొక్కిందని అన్నారు. నాడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి టిడిపి కార్యకర్త పై ఉందని అదే విధంగా ఈ మూడేళ్ల వైసిపి పాలనలో పెరిగిన అధిక ధరలు దురాగతాలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రజలకు వివరించి గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ అందాలంటే అదే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

● జనావాసాల్లో ఇసుక ర్యాంపు ఏర్పాటుపై ఆందోళనకు దిగిన గోరంట్ల




రాజమండ్రి (చైతన్యరథం) అక్టోబర్ 26: రాష్ట్రంలో ఇసుక మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుందని, జననివాసాల మధ్య ఇసుక ర్యాంపు ఏర్పాటు చేయడాన్ని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గౌరంట్ల బుచ్చయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక ఆల్కాట్ తోట 18,19,20 వార్డు సమీపంలో జన నివాసాల మధ్యలో ఇసుక ర్యాంపు ఏర్పాటుకు వైసీపీ నేతలు ప్రయత్నం చేయడంతో స్థానికులతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు అడ్డగోలుగా ఇసుక వ్యాపారం చేయడంతో పాటు ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రాష్ట్రంలో ఆటవిక, అరాచక పాలన సాగుతుదన్నారు. సీఎం, అధికారులు ఇసుక మాఫియా వారితో కుమ్మక్కయి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. రాజమండ్రిలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా జరుగుతుందని దీనికి ఉదాహరణగా ఇప్పుడు జనవాసాల మధ్య ఇసుక ర్యాంపు ఏర్పాటు చేయడం అనేది దుర్మార్గపు చర్య అని దీనివల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని గోరంట్ల ధ్వజమెత్తారు. ఈ ర్యాంపుకు దగ్గరగా మూడు మున్సిపల్ స్కూల్స్, ఒక ప్రైవేట్ స్కూల్ మరియు ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఉందని అలాగే వీటికి సమీపంలో మున్సిపల్ పార్క్ మున్సిపాలిటీ హాస్పిటల్ మరియు మున్సిపల్ ఫంక్షన్ హాల్ ఉన్నాయని, రాజమండ్రి రైల్వే స్టేషన్‌కి ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండు కారణాలతో అందరూ విద్యార్థులు స్కూల్ బస్సులు మరియు వ్యాపారస్తులు ఈ రోడ్డుని ఉపయోగిస్తారని గోరంట్ల అన్నారు. అలాగే ఈ రాంపుకు సమీపంలో సుబ్బయ్యమ్మ ఘాట్ నందు అనేకమంది పుణ్య స్థానాలు ఆచరిస్తారని అలాగే మరో పక్క రజక సోదరులకు దోబీ ఘాట్లు ఉన్నాయని ఈ గట్టు రోడ్డులోనే రైతు బజారు, అనేక దేవాలయాలు, వృద్ధాశ్రమాలు ,రిసార్ట్స్,ఫంక్షన్ హాల్లు ఉన్నాయని ఈ ర్యాంపు ఏర్పాటు చేయడం వల్ల స్థాన ఘట్టానికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అలాగే రజకులకు వాళ్ల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని ఇంత జరుగుతున్నా అధికారులు దీనిపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇసుక ర్యాంపు మూలంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పిల్లలు, వృద్ధులు మరియు ప్రజల ప్రాణాలును దృష్టిలో ఉంచుకుని ఇసుక ర్యాంపును ఇచ్చట ఏర్పాటు చేయవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావడం తధ్యమని హెచ్చరించారు.

# రైతుల పాలిట ఉరితాళ్లుగా మారనున్న మీటర్లు

● రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ మండిపాటు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 26: నాణ్యమైన విద్యుత్ కొరకు స్మార్ట్ మీటర్స్ అంటూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఉరితాళ్లు బిగిస్తుందని రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం మీడియాతో మాట్లాడుతూ... అబద్ధాల పునాదులపై వెలిసిన వైఎస్సార్‌సీపీ నిత్యం ప్రజలకు అవాస్తవాలు చెబుతూ మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని ఏవిధంగా దోచుకుంటున్నారో పెద్దిరెడ్డి చెప్పకనే చెప్పారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలనుకుంటే స్మార్ట్ మీటర్లతో పనేముంది, మీటర్ల కోసం ఖర్చుపెడుతున్నాం అని చెప్పే రూ.1150 కోట్లు జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లోని నేలమాలిగ నిధి కాదు కదా? అది ప్రజా ధనమే కదా అని ప్రశ్నించారు. విద్యుత్ మీటర్ల కొరకు రూ.6,800 కోట్లు ఖర్చు చేస్తున్నామని విద్యుత్ శాఖాధికారులు గత నెలలోనే ముఖ్యమంత్రికి నివేదికిస్తే, నేడు మంత్రి పెద్దిరెడ్డి రూ.1150 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని చెబుతున్నారు, రూ.7,000 కూడా ఖర్చుకాని విద్యుత్ మీటరుకు రూ.37,000 వరకూ ఖర్చు పెట్టడం ద్వారా రాష్ట్రంలో జేగ్యాంగ్ దోపిడీ ఎలా ఉందో బహిర్గతమవుతున్న పరిస్థితి, విద్యుత్ మీటర్ల టెండర్లలో చక్రం తిప్పింది కడప జిల్లాకు చెందిన వారి కంపెనీ కాదా? అని పెద్దిరెడ్డిని సూటిగా ప్రశ్నించారు.

# ప్రభుత్వం ఉల్లి రైతుల్ని ఆదుకోవాలి

● జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి డిమాండ్



జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 26: ఉల్లి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీడీపీ ఇన్‌ఛార్జ్ చదివిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల మండలంలోని చిర్రాజు పల్లె, దండుపల్లె గ్రామాలలో సాగుచేసి నష్టపోయిన ఉల్లి రైతులను పరామర్శించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. ఆ మేరకు రైతుల కోసం స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నష్టపోయిన రైతులకు అందులో నుంచి పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ మాటలను విస్మరించడం జరిగిందన్నారు. నాడు చెప్పిన మాటలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, మరి ముఖ్యంగా వెంటనే ఉల్లి పంట రైతులను ఆదుకోవాలని కోరారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన మాట ప్రకారం మైదుకూరులో మార్కెట్ ని ఏర్పాటు చేసి రైతుల దగ్గర నుంచి ఉల్లిపాయలు కొనుగోలు చేసి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రైతులకు దశలవారీగా రుణమాఫీ కూడా చేసి రుణ విముక్తులు చేశారని తెలిపారు. అనంతరం జిల్లా రైతు సంఘం నాయకులు పొన్నతోట మల్లికార్జున మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న రైతులకు నష్టం తప్ప లాభం లేదన్నారు. కింటాకు 2500 గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుండల మండల ఇన్‌చార్జ్ చదిపిరాళ్ల జయరాంరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అరవిందబాబు పరామర్శ

● ఆర్థిక సాయం అందజేత



పల్నాడు (చైతన్యరథం) అక్టోబర్ 26: అగ్ని ప్రమాద బాధితులను నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు పరామర్శించారు. బాధితులకు అండగా నిలిచారు. బాధితులకు ఆర్థిక సాయం అందించారు. బాధితులు 18 మందికి వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారు. అగ్ని ప్రమాద బాధితులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# చిలకలూరిపేట పట్టణ నూతన బిసి.సెల్ కార్యవర్గం ఎన్నిక





చిలకలూరిపేట (చైతన్యరథం) అక్టోబర్ 26: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా, చిలకలూరిపేట పట్టణ నూతన బిసి సెల్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. చిలకలూరిపేట పట్టణ బిసిసెల్ అధ్యక్షులుగా తన్నీరు పుల్లారావు, ఉపాధ్యక్షులుగా గోపిదేశి ప్రసాద్, రాచపూడి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా మోదుకూరి వెంకట శివరామ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సుంకర వెంకటేశ్వర్లు, శిరమా శ్రీనివాసరావు, అన్నపురెడ్డి నాగరాజు, కార్యదర్శులుగా గరికపాటి సుభాని సింగ్, షేక్ నాగ మస్తాన్, అశ్వద్ధాటి నాగేశ్వరరావు, కోశాధికారిగా పెదాల శ్రీనివాసరావు, నిండుజర్ల అనిల్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గంలో తమకు అవకాశం కల్పించిన మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావుకి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు తమ ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ పోరాటానికి టీఎన్‌టీయూసీ మద్దతు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 26: విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జరిగిన విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర సదస్సులో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, సీఐటీయూసీ బాలకాశీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సదస్సులో రఘురామరాజు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ చేస్తున్న ఈ పోరాటానికి టీడీపీ, టీఎన్‌టీయూసీ మద్దతు తెలుపుతుందన్నారు. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క పీసు రేటును రూ.1.40 పైసలు నుంచి రూ.2.18 పైసలుకు పెంచారని, మళ్ళీ 2018లో రూ.2.18 పైసలు నుంచి రూ.2.87 పైసలకు పెంచారని తెలిపారు. అదేవిధంగా మీటర్ రీడర్స్‌కు ఈపీఎఫ్, ఈ ఎస్ఐ అమలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. పని దినాలు కుదించడం వలన కార్మికులు ఇబ్బందులు పడకూడదని రూ.2.87పై నుండి రూ 3.80 పైసలకు పెంచడము జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో మీటర్ రీడర్స్‌తో పాటు అన్ని కార్మిక రంగాలు ఆనందంగా ఉండేవి కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మిగతా రంగాల కార్మికులను ఏ విధముగా ఇబ్బందులు గురిచేస్తున్నాడో అదే విధముగా మీటర్ రీడర్స్ కుడా కష్టాలు మొదలైయ్యాయన్నారు. వైసీపీ పాలన అంతా రివర్స్ కాబట్టి వీళ్ళకు కూడా పిస్ రేటును రూ 0.18 పైసలు తగ్గించారు. అంతేకాకుండా వీరికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి పీస్ రేటు కాకుండా నెలవారీ వేతన విధానం తీసుకుని వస్తానని మాట ఇచ్చి తప్పాడు అని మండిపడ్డారు.

## టీడీపీ గెలుపు చారిత్రాత్మక అవసరం



గురజాల (చైతన్యరథం) అక్టోబర్ 26: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం చారిత్రాత్మక అవసరమని, అవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ శ్రేణులకు యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచాకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతుందని, వైసీపీ అరాచాకాలను సహించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం మాచవరం మండలం కొత్త గణేశునిపాడు గ్రామంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జగన్ అరాచకానికి ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని లేదంటే రాష్ట్రం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.

# మహిళల రక్షణ గాలికొదిలేసిన జగన్‌రెడ్డి

● గద్దె అనురాధ మండిపాటు

విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 26: ఆడబిడ్డలకు అన్నగా, అండగా ఉంటానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల రక్షణ గాలికొదిలేశారని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ విమర్శించారు. బుధవారం ఉదయం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయం వద్ద ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గద్దె రామమోహన్ అందించిన రూ.50 వేలు విలువ చేసే 7 సైకిళ్లను ముగ్గురు పాఠశాల విద్యార్థినులకు, వివిధ పనులు చేసుకునే నలుగురు కార్యకర్తలకు గద్దె అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జగన్ పాలనలో శాంతిభద్రతలు విఫలం కావడం వల్లే మహిళలకు రక్షణ కరువైందని, ఇంటి నుండి బయటకు వెళ్లిన ఆడపిల్ల భద్రంగా తిరిగి వస్తుందన్న నమ్మకం లేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. ఎవరైతే మహిళలపై దాడులు, హత్యాయత్నాలకు తెగిస్తున్నారో అటువంటి కిరాతకులకు, నేరస్తులకు జగన్ అండగా నిలబడడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఆడబిడ్డలే దుర్మార్గుల దుశ్చర్యలకు బలైపోతున్నారని, పోలీసుల నిర్లక్ష్యం వల్లే కడప జిల్లా బద్వేలులో అనూష చనిపోయిందన్నారు. అనూష పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక రాకుండానే అనూషది ఆత్మహత్య అని పోలీసులు ఎలా నిర్థారిస్తారని గద్దె అనురాధ ప్రశ్నించారు. జగన్ మీద భక్తితో పోలీసులు కూడ జగన్ సేవలోనే తరిస్తున్నారని, ఫలితంగా పోలీసులపై ప్రజలకుండాల్సిన నమ్మకం పూర్తిగా పోయిందన్నారు. ప్యాంను ఓటు వేసి గెలిపిస్తే పాలకులు కూడా ప్యాను క్రింద ఉండే పాలిస్తున్నారని, ప్రజల



కష్టాలు తెలుసుకోవడం లేదన్నారు. సీఎం జగన్ అసమర్థత వల్ల రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని, అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటానని నమ్మించి వారి ఓట్లు దండుకొని, వారి రక్షణను విస్మరించారని, దీనిపై రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని మహిళల పరువు తీసేలా ఏ.పి. మహిళా కమిషన్ వ్యవహరిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో మహిళల రక్షణకు వారి గౌరవాన్ని కాపాడడానికి మహిళా కమిషన్ పనిచేసేదని, వైకాపా ప్రభుత్వంలో మహిళా కమిషన్ జగన్ కమిషన్లాగా మారిందని గద్దె అనురాధ ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు సైకిళ్లు అందజేయడం జరిగిందని ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మూడున్నర ఏళ్లలో ఏ విద్యార్థినికి కూడ ఒక్క సైకిల్ కూడ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, గద్దె ప్రసాద్, పఠాన్ హయత్ ఖాన్, గద్దె రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజల్ని పీక్కుతింటున్న జగన్ సర్కార్

● శ్రీకాకుళం బాదుడే బాదుడులో రామ్మోహన్‌నాయుడు, గౌతు శిరీష



శ్రీకాకుళం (చైతన్యరథం) అక్టోబర్ :26 జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకుందని, విద్యుత్ చార్జీలు ఏడు సార్లు పెంచి బీద ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని శ్రీకాకుళం ఎంపీ యువనేత కింజరావు రామ్మోహన్‌నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మందస మండలం, హరిపురం గ్రామ పంచాయితీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో గౌతు శిరీషతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ప్రజలపై ధరలు, భారాలు మోపారని అన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసారని, పప్పు,ఉప్పు,నూనె ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో బీదప్రజలు పట్టెడన్నం కడుపునిండా తినలేని దైన స్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని, చెత్తపై పన్ను విధించడం దారుణమని చెత్త పన్ను రద్దుచేసే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమానికి ఎక్కడికెళ్లినా అపూర్వమైన స్పందన వస్తుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము బీదలపక్షం అని ఓట్లెయించుకొన్న వైసీపీ శాసనసభ్యులు ప్రజలు ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఇప్పుడు ఏమయ్యారో తెలియట్లేదని, ఇంతటి ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరిస్తున్నా ఒక్క రోజైన శాసనసభలో ప్రస్తావించలేక పోవడం దురదృష్టకరమన్నారు. జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించే ధైర్యం ఈ శాసనసభ్యులకు లేదని దయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల పోరాట స్ఫూర్తి రాష్ట్రంలోనే అభినందనీయం

● ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 26: 71 రోజుల పాటు చిన్నారి విద్యార్థులు పోరాటం చేసి తమ పాఠశాల విలీనాన్ని రద్దు చేయించిన తీరు అందరికి ఆదర్శనీయైందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు వ్యాఖ్యానించారు. చిన్నారుల పోరాట స్ఫూర్తి రాష్ట్రంలోనే అభినందనీయమన్నారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండలం మాయదార్లపల్లి గ్రామంలో పాఠశాల విలువైన ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఆ గ్రామానికి చెందిన చిన్నారులు 71 రోజులపాటు ఆందోళన చేసి ప్రభుత్వ నుంచి వెళ్లిన ప్రక్రియను ఆపేసే విధంగా ఉత్తర్వులు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిరసన కార్యక్రమాల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు టీడీపీ తరపున పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. పాఠశాల విలీన ప్రక్రియను ఆపేస్తున్నట్లు ఉత్తర్వులు రావడంతో ఆయన తన పార్టీ నేతలతో కలిసి పాఠశాలకు వెళ్లి ఇన్ని రోజులుగా ఉద్యమం చేపట్టిన చిన్నారులకు అభినందనలు తెలిపి మిఠాయిలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మాయదారులపల్లి పాఠశాలను బసంపల్లి పాఠశాలలో విలీన ప్రక్రియను ఆపడానికి కృషిచేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సిపిఎం నాయకులకు ఉమామహేశ్వర నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చిన ఉత్తర్వులలో ఇంకా స్పష్టత లేదని మరింత స్పష్టమైన ఆదేశాల కోసం భవిష్యత్తులో ఇంకా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంటుందని కూడా ఉమామహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐడి అధికారులు రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి రావచ్చు

● రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు : బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 26: బాపులపాడు మండలము బొమ్ములూరు, పెరికీడు మరియు తిప్పనగుంట గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చైతన్య కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందన్నారు. అధికారంలో ఉన్న వారి కళ్ళల్లో ఆనందం కోసం సిఐడి అధికారులు పనిచేస్తున్నారని విమర్శించారు. సిఐడి అధికారులు పనిగట్టుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద కేసులు మోపుతున్నారు కానీ అవి కోర్టులలో నిలవడం లేదు ఎందుకు అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సిఐడి అధికారులు విచారణ పేరుతో చిత్రహింసలకు గురి చేస్తున్నారు అని తెలిపారు. కొంతమంది పోలీసు అధికారులు సీఎం మెప్పుకోసం ప్రధాన ప్రతిపక్షంలోని నాయకులు మరియు కార్యకర్తలు పైన తప్పుడు కేసులు పెట్టి మానసికంగా వారిని హింసిస్తున్నారు అని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుందని వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్,మొవ్వ వెంకటేశ్వరరావు, బొమ్ములూరు గ్రామ అధ్యక్షులు, వేగే వెంకట కృష్ణారావు, తిప్పనగుంట గ్రామ అధ్యక్షుడు సాయిల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజేంద్రప్రసాద్, అట్లూరి రాంబాబు , కొండలరావు, కొండేటి ప్రసాద్, గొల్లపూడి ప్రసాద్ పచ్చి గోళ్ళ శ్రీనివాసరావు సావిత్రి పిల్లి వెంకట కిషోర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే మన లక్ష్యం

● శ్రేణులకు బడేటి చంటి, గన్ని పిలుపు

● ముగిసిన మొదటి విడత ప్రజాచైతన్యయాత్ర



ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్26: నవరత్నాల పేరుతో నవ ఘోరాలకు పాల్పడుతూ రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం కోసం ఏలూరు నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి అకుంఠిత దీక్షతో చేపట్టిన పాదయాత్ర స్థానిక 2వ డివిజన్ బావిశెట్టివారిపేట కనకదుర్గమ్మ గుడి వద్ద నుండి ప్రారంభమైంది. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్న దృఢ సంకల్పంతో 45 రోజులపాటు కొనసాగిన మొదటివిడత పాదయాత్రలో బడేటి చంటి నల్ల చొక్కా ధరించడంతో పాటు పాదరక్షలు లేకుండా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు వై.సి.పి ప్రభుత్వ మోసపూరిత విధానాలను బడేటి చంటి ఎండగట్టారు. 45వ రోజు పాదయాత్రలో భాగంగా బుధవారం టి.డి.పి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులతో కలసి బడేటి చంటి పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని సామాన్యుల బతుకులను ప్రశ్నార్థకంగా మార్చివేసిందని ధ్వజమెత్తారు. అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలో పడవేశారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బడేటి చంటి మొదటి విడతగా చేపట్టిన పాదయాత్ర విజయవంతం అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ని అశోక్ బాబు, పాలి ప్రసాద్, దాసరి ఆంజనేయులు, 1,2 డివిజన్ల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పన్నుల భారం, ధరల బాదుడే బాదుడు

● బొరగం శ్రీనివాసులు మండిపాటు



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 26: కుక్కునూరు మండలం, పెదరావిగూడెం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలపై మోపుతున్న పన్నుల భారం, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు మరియు కరెంట్, ఆర్టీసి చార్జీలు పెంపుతో పాటు ప్రజలను దోచేస్తున్న విధానాన్ని వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం బొరగం మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందనీ, రాష్ట్రానికి రాజధాని లేకుండా, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా, రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు అడగకుండా, కేంద్రం ముందు కేసులకు భయపడి వాటినుండి తప్పించుకోవటానికి ఏమి మాట్లాడటం లేదని, రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి లేదని, సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించి రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బ తీశారని జగన్‌రెడ్డి అరాచక పాలన పోయి రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉండాలన్నా, అభివృద్ధి చెందాలన్నా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, సర్పంచ్ కుంజా వెంకటమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు భాగం శ్రీను, బొక్కా బాబురావు, కాటారపు సత్యనారయణ, పొలగానీ నాగేశ్వరరావు, పానకాల శ్రీను, వడ్లకుంట నరసింహారావు, పల్లెల పెద్దిరాజు, పల్లెల వెంకటేశ్వర్లు, కొప్పుల సతీష్, పల్లెల నాగేశ్వరరావు, పల్లెల విరాజు, కంపట రాము, కంపట ఈశ్వరమ్మ, కుంజా వేంకటేశ్వర్లు, కుంజా బసవయ్య, కాకాని రమాదేవి, మామిడి రమేష్, పల్లెల సురేష్, చామంతుల వెంకన్న, వేములపల్లి రాజు, పల్లెల రవికుమార్, పల్లెల పుల్లారావు, ఊరకరణం నాగేశ్వర ప్రసాద్, ఊరకరణం తిరుమల కుమార్, పిచ్చుక రాజు, కుంజ భద్రం, కుంజ రమేష్, అంగిరెకుల బాలాజీ, బైగానీ శ్రీనివాస్, చాపర్ల రమేష్, ఏలూరి శివ, బొల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


జాబ్ క్యాలండర్ ఏది?
AP నిరుద్యోగుల ఆవేదన
ఇదేం జాబ్ క్యాలెండర్?
మహిళలకు భద్రత ఏది?
పోలీసుల నిర్లక్ష్యం ఖరీదు..
ఓ యువతి ప్రాణం!
అదృశ్యమైందని ఫిర్యాదు చేసినా కానరాని చర్యలు
రైతన్నలకు మద్దతు ధర ఏది?
ధర లేక నేలపాలు..
బడుగు, బలహీన వర్గాలకు భరోసా ఏది?
విదేశీ విద్యకు బ్రేక్!
జవాబు చెప్పు జగన్ రెడ్డి


బీసీలు మళ్ళీ
మోసపోరు
900 నామినేటెడ్ పదవుల్లో ఒక్కటి కూడా
బీసీలకు కేటాయించకుండా
అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి
కేటాయించి బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నాడు
మోసగాడు